ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ మున్ముందు మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 7 ఏప్రిల్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 21 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ


CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## బీఆర్ఎస్‌తో ఒప్పందం మేరకే ఎమ్మెల్సీ బరిలో బీజేపీ: పొన్నం



## రమణీయం.. రాములోరి కల్యాణం

### భద్రాచలంలో వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం
### ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం దంపతులు
### నేడు శ్రీరామ మహాపట్టాభిషేకం వస్త్రాలు సమర్పించనున్న గవర్నర్



**భద్రాచలం, ఏప్రిల్ 6 (అక్షరం న్యూస్)**

భద్రాద్రి రాములోరి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. రామ నామ జపంతో భక్తులు పరవశించిపోతుండగా.. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. శ్రీరామ నవమి సందర్భంగా ఆదివారం తెల్లవారుజామున 2 గంటలకే స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం తిరువారాధన, ఆరగింపు, మంగళాశాసనం, అభిషేకం చేశారు. తదుపరి ధ్రువమూర్తులకు కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజారామయ్యర్, కమిషనర్ శ్రీధర్ పాల్గొన్నారు. ఉదయం 9.45 గంటలకు వేద పండితుల మంత్రోచ్చరణ నడుమ ఊరేగింపుగా మిథిలా స్టేడియంలోని కల్యాణ మండపానికి స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను తీసుకొచ్చారు. స్వర్ణ సింహాసనంపై స్వామివారిని, అమ్మవారిని ఆసీనులను చేశారు. కళ్యాణం సందర్భంగా భక్తరామదాసు చేయించిన నగలను వధూవరులకు ధరింపజేశారు.



## సన్నబియ్యం అన్నం రుచిచూసిన సీఎం

### లబ్ధిదారుడి ఇంట లంచ్



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 6 (అక్షరం న్యూస్)**

సన్న బియ్యంపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించేందుకు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ఏదో ఒకరోజు లబ్ధిదారుల ఇళ్లలో భోజనం చేయాలని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆ పిలుపులో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి బూర్గంపాడు మండల పరిధిలోని సారపాక కు చేరుకున్నారు. అక్కడి సన్న బియ్యం లబ్ధిదారుడు శ్రీను ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులతో కలసి సహపంక్తి భోజనం చేశారు. అదేవిధగా సీఎం వెంట వెళ్లిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మంత్రుల తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు కూడా అక్కడే సన్న బియ్యం అన్నం ఆరగించారు.

## గురుకులంలో భట్టి ఆకస్మిక తనిఖీ

### విద్యార్థినులతో కలిసి భోజనం



## కృష్ణా ట్రైబ్యునల్ విచారణకు నేనొస్తా

### తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దేందుకు కృతనిశ్చయంతో ఉన్నాం
### న్యాయ బృందంతో సమీక్షలో మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్, ఏప్రిల్ 6 (అక్షరం న్యూస్):**

కృష్ణా జలాల్లో ఏపీ-తెలంగాణ వాటాల పంపిణీకి జస్టిస్ బ్రిజేశ్‌కుమార్ నేతృత్వంలోని ట్రైబ్యునల్-2 విచారణలకు తానూ స్వయంగా హాజరవుతానని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. ఆదివారం ఆయన జలసౌధలో సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్ నేతృత్వంలో కృష్ణా ట్రైబ్యునల్-2 ఎదుట రాష్ట్రం తరఫున వాదనలను వినిపిస్తున్న న్యాయ బృందంతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. న్యాయ బృందానికి సంపూర్ణ సహకారం అందిస్తానన్నారు. డాటా సేకరణ, క్షేత్రస్థాయి సమాచారం, పిటిషన్లను



## పాంబన్ వంతెనను ప్రారంభించిన ప్రధాని..




**తమిళనాడు సీఎం గైర్హాజరు**
**సాంకేతికత-సంప్రదాయాల సమ్మేళనం పాంబన్**
**వందేళ్ల క్రితం గుజరాతీ బిడ్డ నిర్మించాడు**
**ఇప్పుడు మళ్లీ గుజరాత్ బిడ్డకు అవకాశం: మోదీ**

**చెన్నై, ఏప్రిల్ 6 (అక్షరం న్యూస్):**

తమిళనాడు అభివృద్ధికి కేంద్రం ఎంతో చేస్తోందని ప్రధాని మోదీ అన్నారు. అయినా అకారణంగా ఏడవడం కొందరికి అలవాటుగా మారిందని విమర్శించారు. 'వారు ఏడుస్తూనే ఉంటారు. మనమేమీ చేయలేం' అని తమిళనాడు సీఎం స్టాలిన్ అండ్‌కోపై ధ్వజమెత్తారు. అలాగే తనకు ఎంతో మంది తమిళనాడు నేతలు లేఖలు రాస్తుంటారని.. ఒక్కరు కూడా తమిళంలో సంతకం చేయడం లేదని ఆక్షేపించారు. శ్రీలంక పర్యటన ముగించుకుని ఆదివారం మధ్యాహ్నం వాయుసేనకు

## నేడు, రేపు అక్కడక్కడ వానలు



## డ్రగ్స్ డోర్ డెలివరీ

**కొరియర్ పార్సిళ్లలో సరఫరా**
**ఇంటికే.. గంజాయి, సింథటిక్ డ్రగ్స్**
**టీజీ-న్యాబ్ విచారణలో బహిర్గతం**
**త్వరలో కొరియర్ సర్వీసులతో సమావేశానికి టీజీ-న్యాబ్ కసరత్తు**



**హైదరాబాద్, ఏప్రిల్ 6 (అక్షరం న్యూస్):**

మత్తుపదార్థాల బానిసలు ఆర్డరిస్తే.. కొరియర్‌లో ఇంటికే డ్రగ్స్‌ను సరఫరా చేసేలా కొన్ని గ్యాంగు లు వ్యవస్థలను ఏర్పాటు చేసుకున్నట్లు తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో(టీజీ-న్యాబ్) గుర్తించింది. గంజాయి మొదలు.. సింథటిక్ డ్రగ్స్ వరకు ఆర్డరిస్తే.. ఇంటికే పంపిస్తామని డ్రగ్స్ పెడ్లర్లు తమ వినియోగదారులకు ఆఫర్లిస్తున్నట్లు నిర్ధారించింది. ఇటీవల అమెరికా సహా.. ఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్‌లో డ్రగ్స్ దందా చేసే అంతర్జాతీయ ముఠా గుట్టును టీజీ-న్యాబ్ రట్టు చేసిన విషయం తెలిసిందే..! తదుపరి దర్యాప్తులో ఈ కేసులో సౌరభ్ సుభాష్ అనే ఏజెంట్ కొరియర్ ద్వారా పదిసార్లు విదేశాల నుంచి డ్రగ్స్‌ను తెప్పించినట్లు అధికారులు గుర్తించారు. అంతర్జాతీయ కొరియర్ సర్వీసులు మొదలు.. దేశీయంగా ఆ సేవలందించే సంస్థలు తాము ఏ సరుకును డెలివరీ చేస్తున్నామనే దాన్ని..

# పాంబన్ వంతెనను ప్రారంభించిన ప్రధాని..

చెందిన ప్రత్యేక హెలికాప్టర్‌లో నేరుగా రామనాథపురం జిల్లా మండపం వచ్చిన ప్రధాని.. పాంబన్ సముద్ర వంతెనను లాంఛనంగా ప్రారంభించారు. వంతెన పై నుంచి రైలుకు, కింది నుంచి నౌకా రవాణాకు కూడా పచ్చజెండా ఊపారు. అంతేగాక రాష్ట్రంలో రూ.8,300 కోట్ల విలువైన వివిధ రైలు, రోడ్డు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో ప్రధాని ప్రసంగించారు. తమిళనాడుకు రావలసిన నిధులను కేంద్రం నిలిపివేసిందన్న సీఎం స్టాలిన్ ఆరోపణలను మోదీ ఈ సందర్భంగా ఖండించారు. గతంతో పోలిస్తే గడిచిన పదేళ్లలో తమిళనాడుకు 3 రెట్లు అధికంగా నిధులిచ్చామన్నారు. 'గత పదేళ్లలో తమిళనాడుకు రైల్వే బడ్జెట్‌ను 7రెట్లు పెంచాం. రామేశ్వరం సహా రాష్ట్రంలో 77 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నాం. పీఎం ఆవాస్ యోజన కింద తమిళనాడులో 12 లక్షలకు పైగా ఇళ్లు నిర్మించాం. ఆయుష్మాన్ భారత్ పథకం కింద ఈ రాష్ట్రంలో కోటికిపైగా చికిత్సలు జరిగాయి' అని తెలిపారు. హిందీ భాషను కేంద్రం తమపై రుద్దాలని చూస్తోందని ఆరోపిస్తున్న స్టాలిన్‌పై ప్రధాని పరోక్షంగా విమర్శలు గుప్పించారు. 'చాలా మంది తమిళనాడు నాయకులు నాకు లేఖలు రాస్తుంటారు. కానీ ఎవరూ తమిళంలో సంతకం చేయరు. నిజంగా వారికి తమిళ భాష అంటే అంత అభిమానముంటే మొదట తమిళంలో సంతకం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నా' అని వ్యాఖ్యానించారు.

%స్త్ర.స్త్రఅట

%డాక్టర్లు కావాలని కలలు కంటున్న పేద నేపథ్యం కలిగిన విద్యార్థులకు మేలు చేసేలా వైద్య విద్య కోర్సులను మాతృభాష తమిళంలో బోధించాలని స్టాలిన్ ప్రభుత్వాన్ని ఆయన కోరారు. తమిళ భాష, సంస్కృతిని ప్రపంచం నలుమూలలకూ చేర్చేందుకు కేంద్రం నిరంతరం కృషిచేస్తోందన్నారు. శ్రీరాముడి జీవితం, సుపరిపాలనా స్ఫూర్తి.. జాతి నిర్మాణానికి ముఖ్యమైన పునాదిగా పని చేస్తాయని చెప్పారు. శ్రీరామనవమి సందర్భంగా పవిత్ర భూమి రామేశ్వరం నుంచి దేశ పౌరులందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ప్రకటించారు.

పాంబన్‌తో ఎంతో మేలు

'భారతరత్న' డాక్టర్ కలాం జన్మించిన భూమి రామేశ్వరమని ప్రధాని తెలిపారు. ఆయన జీవితం సైన్స్–ఆధ్యాత్మికత సమ్మిళితమని.. కొత్త పాంబన్ వంతెన కూడా సాంకేతిక–సంప్రదాయాల సమ్మేళనంగా అభివర్ణించారు. వేల సంవత్సరాల పురాతనమైన ఈ పట్టణం.. ఇప్పుడు 21వ శతాబ్దపు ఇంజనీరింగ్ అద్భుతంతో.. ప్రధాన భూభాగానికి అనుసంధానమైందన్నారు. పాంబన్ సహా దేశంలో నాలుగు దిక్కులా నిర్మించిన వంతెనలను మోదీ ప్రస్తావించారు. ఉత్తరాన జమ్మూకశ్మీర్‌లోని చీనాబ్ వంతెన ప్రపంచంలోనే ఎత్తయిన రైలు వంతెనల్లో ఒకటని.. పశ్చిమాన ముంబైలో ఇప్పుడు దేశంలోనే అతి పొడవైన సముద్రపు వంతెన అటల్ సేతు ఉందని.. తూర్పున అసోంలోని బోగిబీల్ వంతెన పురోగతికి నిదర్శనంగా నిలుస్తుందని తెలిపారు. మత్స్యకారుల భద్రతకు తమ ప్రభుత్వం నిబద్ధతతో పని చేస్తోందని.. గత పదేళ్లలో శ్రీలంక చెర నుంచి 3,700 మందికి పైగా మత్స్యకారులను స్వదేశానికి తీసుకొచ్చామని చెప్పారు. ఇదిలా ఉండగా, శ్రీలంకలో మూడ్రోజుల పర్యటనలో చివరి రోజు ఆదివారం ప్రధాని మోదీ చారిత్రక, ఆధ్యాత్మిక నగరం అనూరాధపురకు వెళ్లారు. అక్కడ రూ.780కోట్ల భారత్ సాయంతో పునర్నిర్మించిన మహో–ఒమన్‌థాయ్ రైల్వే లైనును ప్రారంభించారు.

%ష్ట్ర.స్త్రఅట

%తర్వాత జయశ్రీ మహాబోధి ఆలయాన్ని సందర్శించారు. క్రీ.పూ.3వ శతాబ్దంలో అశోక చక్రవర్తి కుమార్తె సంఘమిత్త మహా థెరి నెలకొల్పిన మహాబోధి వృక్షం వద్ద ప్రార్థనలు చేశారు. మరోవైపు, మోదీ కోరిక మేరకు ఆదివారం 11 మంది తమిళ జాలర్లను శ్రీలంక విడుదల చేసింది.

అప్పుడూ.. ఇప్పుడూ గుజరాతీ బిడ్డే

పాంబన్‌లో వందేళ్ల క్రితం గుజరాత్‌కు చెందిన వ్యక్తి రైల్వే వంతెన నిర్మించారని, మళ్లీ శతాబ్దం తర్వాత ఇదే స్థలంలో కొత్త వంతెన నిర్మించే అదృష్టం గుజరాతీ బిడ్డ(మోదీ)కే వచ్చిందని మోదీ సభలో వ్యాఖ్యానించారు. పాంబన్ కొత్త రైలు వంతెనను ప్రారంభించి, జాతికి అంకితం చేసిన అనంతరం ప్రధాని.. తమిళ సంప్రదాయ దుస్తులైన ధోవతి, పట్టు చొక్కా, పట్టు అంగవస్త్రం ధరించి రామేశ్వరంలోని పర్వతవర్ధినీ సమేత రామనాథస్వామి ఆలయాన్ని సందర్శించారు. మధ్యాహ్నం 12.45 గంటలకు ఆలయానికి వెళ్లిన ఆయన మూలవిరాట్ ముంగిట నేలపై ఆశీనులై స్వామివారికి మొక్కారు. ఇదిలా ఉండగా, హెలికాప్టర్లో శ్రీలంక నుండి రామనాథపురం మండపం వచ్చేటప్పుడు 'రామసేతు'ను దర్శించుకునే అరుదైన భాగ్యం తనకు కలిగిందని మోదీ 'ఎక్స్'లో పేర్కొన్నారు. 'దైవానుకూలంగా అయోధ్యలో సూర్యతిలకధారణ జరిగే సమయంలో ఈ సేతుబంధనాన్ని వీక్షించాను. ఇలా ఒకే సమయంలో రెండు దర్శనాలు శ్రీరామచంద్రుడి అనుగ్రహమే' అన్నారు.

పార్లమెంటులో మోదీ ప్రకటన చేయాలి: స్టాలిన్

పాంబన్ వంతెన ప్రారంభోత్సవానికి సీఎం స్టాలిన్ హాజరుకాలేదు. ముందుగా ఖరారైన కార్యక్రమాలు ఉన్నందున ప్రారంభోత్సవానికి రాలేనని ముందుగానే ప్రధానికి తెలియజేశానని ఆయన తెలిపారు. ఆదివారం ఊటీలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. తమిళ గడ్డపై అడుగుపెట్టిన మోదీ.. డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదని పార్లమెంటులో విస్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ సవరణ చేయాలని.. సముచిత పునర్విభజనకు ఇదొక్కటే మార్గమని.. మోదీ ఈ పనిచేస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. 1971 జనాభా లెక్కల ప్రకారమే పునర్విభజన చేపడతామని 2001లో నాటి ప్రధాని వాజపేయి హామీ ఇచ్చారని.. దీనికి కేంద్రం కట్టుబడి ఉండాలని కోరారు.

# రమణీయం.. రాములోరి కల్యాణం

తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఎనుముల రేవంత్‌రెడ్డి తొలిసారి సతీసమేతంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. రేవంత్‌రెడ్డి, ఆయన సతీమణి గీత ఉదయం 11.33 గంటలకు రామాలయానికి చేరుకున్నారు. వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. పూజల తర్వాత సీఎం దంపతులు 11.45 గంటలకు మిథిలా స్టేడియానికి చేరుకున్నారు. అక్కడ జీలకర్రబెల్లం సమయంలో పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను రామయ్యకు సమర్పించారు. మధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్ లగ్నం సమీపించగానే వేద పండితులు ఉత్సవమూర్తుల శిరస్సుపై జీలకర్ర బెల్లం ఉంచారు. అనంతరం మూడు సూత్రాలతో కన్నుల పండువగా మాంగళ్య ధారణ నిర్వహించారు. సీతారాముల కల్యాణాన్ని డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు తుమ్మల, పొంగులేటి తిలకించారు. అదేవిధంగా హైకోర్టు న్యాయమూర్తులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. టీటీడీ తరఫున చైర్మన్ బీఆర్ నాయుడు శ్రీసీతారాములకు పట్టు వస్త్రాలు సమర్పించారు.

భారీగా తరలివచ్చిన భక్తజనం
సీతారాముల కల్యాణాన్ని తిలకించడానికి తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. వసతి సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎండ తీవ్రతను తాళలేక అవస్థలు పడ్డారు. కల్యాణ మండపానికి చేరుకునే మార్గాల్లో బారికేడ్లను ఏర్పాటు చేయడంతో భక్తులు ఇక్కట్ల పాలయ్యారు. సీఎం రేవంత్‌రెడ్డి వచ్చే సమయంలో గంటపాటు సామాన్య భక్తులకు స్వామి వారి దర్శనాన్ని నిలిపివేశారు. ఒక మహిళా ఎస్సై అత్యుత్సాహం ప్రదర్శించారు. నిఘా వర్గాల సిబ్బందిని సైతం వెళ్లిపోవాలని హుకుం జారీ చేయడం గమనార్హం. ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సీఎం రాకను చిత్రీకరించేందుకు ప్రయత్నించగా వారినీ ఆ ఎస్సై వెళ్లిపోవాలని హెచ్చరించారు. తమకు పాస్‌లు ఉన్నాయని చెప్పినా వినిపించుకోలేదు. చివరిలో కల్యాణ తలంబ్రాల కోసం భక్తులు తీవ్ర ఇబ్బంది పడాల్సి వచ్చింది.

నేడు శ్రీరామ మహాపట్టాభిషేకం

కల్యాణం అనంతరం ఒక్క రామయ్యకు మాత్రమే నిర్వహించే విలక్షణ ఉత్సవం మహాపట్టాభిషేకం. ఏటా శ్రీరామ నవమి మరుసటి రోజు జరిగే ఉత్సవాన్ని శ్రీరామ మహాపట్టాభిషేకంగా పేర్కొంటారు. ఇందులో భాగంగా శ్రీరాముడికి ఆభరణాలతో పాటు రాజదండం, రాజముద్రిక, ఛత్రం, శంఖు, చక్రాలు, కిరీటం ధరింపజేస్తారు. సోమవారం నిర్వహించే ఈ పట్టాభిషేకానికి భద్రాచలం దేవస్థానం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. శ్రీరామ మహాపట్టాభిషేకానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు.

# డ్రగ్స్ డోర్ డెలివరీ

ముఖ్యంగా డ్రగ్స్‌ను గుర్తించే వ్యవస్థను అభివృద్ధి చేసుకోలేదు. దీన్ని డ్రగ్స్ ముఠాలు వరంగా మార్చుకుంటున్నాయి. ఇలా సౌరభ్ పుణెలోని బోపడి ప్రాంతంలోఉన్న డీహెచ్‌ఎల్ కొరియర్ సర్వీసు ద్వారా 2023లో ఏడు సార్లు.. పుణెలోని హింజ్వాడీ చిరునామాకు ఫెడెక్స్ కొరియర్ సర్వీసు ద్వారా మూడు సార్లు పార్సిళ్లలో డ్రగ్స్ అందాయి. ఇలా తెప్పించిన డ్రగ్స్‌ను ఈ ముఠా హైదరాబాద్‌కు తరలించేదని నిర్ధారించారు.

పార్సిల్ చిరిగి వెలుగులోకి..

ఈ ఒక్క కేసే కాకుండా.. గత ఏడాది డిసెంబరులో విశాఖపట్నం నుంచి ఢిల్లీకి డీటీడీసీ కొరియర్ ద్వారా మాదకద్రవ్యాలను పంపుతున్న ఓ ముఠాను ఏపీ పోలీసులు అరెస్టు చేశారు. విశాఖ ఏజెన్సీల్లో గంజాయి కొనుగోలు చేసే ఈ ముఠా.. శ్రీహరిపురంలో ఓ ఇంటిని అద్దెకు తీసుకుని, అక్కడి నుంచి చేతి తొడుగుల వ్యాపారం ముసుగులో గంజాయిని ఢిల్లీకి పంపించేది. ఓ సారి ఢిల్లీకి పంపిన ఒక పార్సిల్‌కు సంబంధించి చిరునామా సరిగా లేకపోవడంతో తిరుగుటపాలో వచ్చింది. ఆ సమయంలో పార్సిల్ చిరిగిపోవడంతో అందులోని గంజాయి బయటపడింది. దీంతో.. ఈ ముఠా గుట్టురట్టయింది. గత ఏడాది కేరళలోని కోచి కేంద్రంగా విదేశాల నుంచి కొరియర్ ద్వారా డ్రగ్స్ తెప్పించుకుంటున్న ముఠాను అక్కడి పోలీసులు అరెస్టుచేశారు. దాదాపు పది కొరియర్ కంపెనీల ద్వారా ఈ పార్సిళ్లు రావడంతో.. అక్కడి పోలీసులు కొరియర్ కంపెనీల ఏజంట్లతో సమావేశం నిర్వహించి, అనుమానాస్పద పార్సిళ్ల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వివరించారు. మహారాష్ట్రలో ఏటా రూ.వందల కోట్ల డ్రగ్స్ పట్టుబడుతుంటే.. అందులో కొరియర్ సర్వీసుల ద్వారా విదేశాల నుంచి వస్తున్నవి ఎక్కువగా ఉన్నాయని ఆ రాష్ట్ర హోంమంత్రి గత ఏడాది విధానసభలో ప్రస్తావించారు.

యాక్షన్‌లోకి టీజీ–న్యాబ్

డ్రగ్స్ డోర్ డెలివరీ ఉదంతం నేపథ్యంలో టీజీ–న్యాబ్ అప్రమత్తమైంది. కొరియర్ కంపెనీలతో ఓ సమావేశాన్ని ఏర్పాటు చేసి, అనుమానాస్పద పార్సిళ్లను గుర్తించేలా వారికి ఆదేశాలు జారీ చేయనున్నట్లు టీజీ–న్యాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య తెలిపారు. 2016లోనూ డార్క్ వెబ్‌లో ఆర్డరిస్తే.. కొరియర్‌లో విదేశాల నుంచి సికింద్రాబాద్‌కు డ్రగ్స్ డెలివరీ అయిన ఉదంతాలున్నాయి. అప్పట్లో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌గా ఉన్న అకున్ సభర్వాల్ కొరియర్ సంస్థలతో సమావేశం ఏర్పాటు చేసి, అప్రమత్తంగా లేకుంటే.. కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# కుక్కల దాడిలో బాలుడు మృతి

గుంటూరు క్రైమ్ ఏప్రిల్ 6
మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం ఓ ముక్కు పచ్చలారని బాలుడిని బలి తీసుకుంది. ఎన్నో మార్లు వార్తాపత్రికల్లో కుక్కల బెడద గురించి ప్రస్తావించిన గుంటూరు మున్సిపల్ ఆరోగ్యశాఖ చర్యలు తీసుకోకపోవడంతో ఓ కన్న తల్లి కి కడుపు కోత ను తండ్రికి పుట్టెడు సోకాన్ని మిగిల్చింది. నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని స్వర్ణభారతి నగర్ లో శ్రీరామనవమి రోజున ఇంటి బయట ఆడుకుంటున్న ఐజక్ అనే 4 సంవత్సరాల బాలుడు పై వీధి కుక్కలు ఆదివారం దాడికి దిగాయి.
చుట్టుపక్కల వాళ్ళు వచ్చి కుక్కల్ని తోలి రక్తపు మడుగులో ఉన్న బాలుడును ఉరుకుల పరుగులమీద జి జి హెచ్ కు తరలించారు. మెడపై బలమైన గాయాలు అవ్వడం తో వైద్యం తీసుకుంటూ బాలుడు మృతి చెందాడు. ఈ ఘటనపై బాలుడు తండ్రి నాగరాజు తల్లి రాణి మాట్లాడుతూ ఇప్పటికే మున్సిపల్ అధికారులకు కుక్కల బెడద గురించి ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోలేదని నగరంలో పట్టిన వీధి కుక్కలను తమ నివాసాల్లో వదలడం వల్లే తన కొడుకు ఈ గతి పట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు.

దీనికి బాధ్యులైన మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. తమ కొడుకు మృతదేహానికి పోస్టుమార్టం వద్దని మృతదేహాన్ని తమకు అప్పగించవలసిందిగా జిజిహెచ్ ఎదుట కుటుంబ సభ్యులతో కలిసి ఆందోళన నిర్వహించారు. ఈ ఘటనపై నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# గౌడ మహిళలను గుడి నుంచి పంపేసిన పూజారి

## పోలీస్‌స్టేషన్ వద్ద బైఠాయించిన మహిళలు
## పూజారి, ముగ్గురు గ్రామ కమిటీ సభ్యులపై కేసుల నమోదు

మోర్తాడ్, ఏప్రిల్ 6 ఆలయం నుంచి గౌడ సామాజిక వర్గానికి చెందిన మహిళలను పంపించిన ఘటన నిజామాబాద్ జిల్లాలో జరిగింది. ఏర్గట్ల మండలం తాళ్లరాంపూర్‌లోని కోదండరామాలయంలో శ్రీరామ నవమికి ముందు రోజు కుంకుమార్చన జరపడం ఆనవాయితీ. దాంతో శనివారం గౌడ కులానికి చెందిన మహిళలు ఆలయంలోకి వెళ్లారు. అయితే, లోపలికి రానివ్వవద్దని గ్రామ కమిటీ సభ్యులు చెప్పారంటూ.. బయటకు వెళ్లిపోవాలని ఆలయ పూజారి వారికి చెప్పారు. అయినా మహిళలు వెళ్లకపోవడంతో మీరు వెళ్తేనే కుంకుమార్చన చేస్తామని చెప్పడంతో పూజలకు అంతరాయం కలిగించవద్దని మహిళలు బయటకు వెళ్లారు.

అనంతరం వారు ఏర్గట్ల పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి గ్రామకమిటీ సభ్య లు, పూజారిపై ఫిర్యాదు చేసి, పోలీస్‌స్టేషన్ వద్ద బైఠాయించారు. దీంతో పోలీసులు పూజారిపై, ముగ్గురు గ్రామ కమిటీ సభ్యులపై కేసులు నమోదు చేశారు. కాగా, గ్రామ కమిటీకి గౌడ సంఘానికి మధ్య వివాదం జరుగుతోంది. గ్రామ కమిటీకి గీత కార్మికులు డబ్బులు ఇవ్వాలని కమిటీ సభ్యులు డిమాండ్ చేయగా గీత కార్మికులు స్పందించలేదు. దాంతో కల్లు తాగకుండా కొన్ని నెలలుగా గీత కార్మికులను గ్రామం నుంచి బహిష్కరించారు. ఇటీవల వివాదం సద్దుమణిగిందని భావించిన ఆ సామాజిక వర్గ మహిళలు శ్రీరామనవమి ఉత్సవాల్లో పాల్గొనేందుకు సిద్ధమవ్వగా ఈఘటన జరిగింది.




# గురుకులంలో భట్టి ఆకస్మిక తనిఖీ

**వైరా, ఏప్రిల్ 6 (అక్షరం న్యూస్):**
ఖమ్మం జిల్లా వైరాలోని తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలను ఆదివారం రాత్రి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. ముందుగా పాఠశాల ఆవరణలో విద్యార్థినులతో ప్రత్యేకంగా సమావేశమైన భట్టి విక్రమార్క అక్కడ వసతులు, ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు.

ఈ సమయంలో "డిన్నర్ రెడీగా ఉందా? అంతా కలిసి భోజనం చేద్దాం పదండి" అంటూ పిల్లలను వెంట పెట్టుకొని ఎమ్మెల్యే రాందాసనాయక్‌తో కలిసి డైనింగ్ హాల్‌కు వెళ్లారు. ఆ తర్వాత విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. మెనూ పాటిస్తున్నారా.. భోజనాల్లో నాణ్యత ఎలా ఉంటుంది? అంటూ విద్యార్థినులను ప్రశ్నించారు. దాంతో భోజనం నాణ్యత బాగుంటుందని, మెనూ పాటిస్తున్నారని విద్యార్థినులు సమాధానమిచ్చారు.

# నేడు, రేపు అక్కడక్కడ వానలు

**హైదరాబాద్, ఏప్రిల్ 6 (అక్షరం న్యూస్):**
రాష్ట్రంలో రెండు రోజుల పాటు అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఆదివారం తెలిపింది. సోమ, మంగళవారాల్లో పలుజిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. మంగళవారం ఖమ్మం, భద్రాద్రి, సూర్యాపేట, నల్లగొండ, మహబూబాబాద్, ములుగు, జనగామ, హనుమకొండ, సూర్యాపేట జిల్లాల్లో వానలు పడే అవకాశముందని పేర్కొంది. ఈ రెండు రోజులు అన్ని జిల్లాల్లోనూ గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 డిగ్రీల్లోపే నమోదవుతాయని తెలిపింది. కాగా, ఆగ్నేయ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో రానున్న 48 గంటల్లో దక్షిణ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడుతుందని వాతావరణ శాఖ తెలిపింది. తర్వాత మరింత బలపడి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలోకి ప్రవేశిస్తుందని అంచనా వేసింది.

# కృష్ణా ట్రైబ్యునల్ విచారణకు నేనొస్తా

రూపొందించే విషయంలో న్యాయబృందానికి పూర్తి సహకారం అందించాలని, వారికి అవసరమైన రవాణా, బస సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. ట్రైబ్యునల్ విచారణల సందర్భంగా న్యాయ బృందానికి మంత్రి పలు సూచనలు చేశారు. "తెలంగాణ వాదనలు కేవలం గణాంకాల కోసం కాదు. న్యాయం కోసం జరిపే పోరాటం. రాష్ట్ర హక్కులను కాపాడుకునే తాపత్రయం" అని వ్యాఖ్యానించారు. రాజ్యాంగబద్ధంగా.. సాంకేతికపరంగా రాష్ట్రానికి న్యాయమైన వాటాలను దక్కించుకునేలా ట్రైబ్యునల్ ఎదుట బలమైన వాదనలను వినిపించాలని న్యాయబృందాన్ని కోరారు. దశాబ్దాలుగా తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని సరిచేసేందుకు కాంగ్రెస్ సర్కారు కృతనిశ్చయంతో ఉందన్నారు. సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్ ఇటీవల జరిగిన విచారణ వివరాలను మంత్రికి వివరించారు.

ఈనెల 15 నుంచి 17 తేదీల్లో జరిగే విచారణకు సర్వసన్నద్ధంగా ఉన్నామన్నారు. తెలంగాణ హక్కుల సాధన కోసం ఇప్పటి వరకు జరిగిన విచారణల్లో తాము చేసిన వాదనలను, తాజా స్థితిగతులను వెల్లడించారు. తెలంగాణలో కృష్ణానది పరీవాహక విస్తీర్ణం, జనాభా, సాగునీటి సరఫరా సామర్థ్యం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని, సమ కేటాయింపుల కోసం ట్రైబ్యునల్ ఎదుట వాదనలను వినిపిస్తున్నట్లు చెప్పారు. సమీక్షలో నీటిపారుదల శాఖ సలహాదారులు ఆదిత్యనాథ్‌దాస్, ఈఎన్‌సీ(జనరల్) జి.అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తో ఒప్పందం మేరకే ఎమ్మెల్సీ బరిలో బీజేపీ: పొన్నం

**హైదరాబాద్, ఏప్రిల్ 6 (అక్షరం న్యూస్):**
బీఆర్ఎస్‌తో ఒప్పందంలో భాగంగానే హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ పోటీ చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. లేదంటే బలమే లేని చోట బీజేపీ ఎలా బరిలో నిలుస్తుందని ఓ ప్రకటనలో ప్రశ్నించారు. 'హైదరాబాద్ స్థానిక సంస్థలకు ఉన్న మొత్తం 112 ఓట్లలో బీజేపీకి 27 ఓట్లే ఉన్నాయి. ఎంఐఎంకు 49, బీఆర్ఎసకు 23, కాంగ్రెసకి 13 ఓట్లున్నాయి. గెలిచే బలం లేదని కాంగ్రెస్ పోటీ చేయకుండా తటస్థంగా ఉంది.

బీఆర్ఎస్ కూడా పోటీలో లేదు. అలాంటప్పుడు 27 ఓట్లతో బీజేపీ గెలుపెలా సాధ్యం? బీజేపీ అభ్యర్థికి బీఆర్ఎస్ ఓట్లు వేస్తుందా? ఈ మేరకు రాజకీయ అవగాహన చేసుకున్నారా?' అని నిలదీశారు. ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్.. బీజేపీకి లోపాయికారిగా సహకరించిందని ఆయన అన్నారు.

# కల్తీ మద్యం గుట్టురట్టు

నల్లగొండ ప్రతినిధి, ఆంధ్రప్రభ :నల్లగొండ జిల్లాలో సృష్టించిన కల్తీ మద్యం తయారీ కేసులో నల్లగొండ పోలీసులు ఆదివారం ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. వీరి నుండి 600 లీటర్ల స్పిరిట్, 600 లీటర్ల కల్తీ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పీ శరత్ చంద్ర పవార్ వివరాలు వెల్లడించారు.

ఐదుగురు నిందితులను అరెస్టు చేయగా మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని తెలిపారు. ఈ కేసులో నిందితులైన ఐదుగురు చండూరు మండల కేంద్రానికి చెందిన వారు కాగా, ప్రధాన నిందితుడు బెంగుళూరు, మరో నిందితుడు కనగల్ మండలం జి ఎడవెల్లి గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించామన్నారు. నిందితుల్లో ఎర్రజెల్ల రమేష్, శ్రీనివాస్ గౌడ్ , మహమ్మద్ జానీ పాషా, దోమలపల్లి యాదగిరి, బొమ్మరబోయిన భార్గవ్, సాయం ఉపేంద్ర, జాల వెంకటేశ్ ఉన్నారు.

సిబ్బందిని అభినందించిన ఎస్పీ..

కల్తీ మద్యం నిందితులను అరెస్టు చేసిన పోలీసు సిబ్బందిని ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు. ఈనెల 6వ తేదీన నాంపల్లి మండలంలో కల్తీ మద్యం తయారీ ఘటన వెలుగు చూడగానే దేవరకొండ ఏఎస్పీ మౌనిక ఆధ్వర్యంలో ప్రత్యేక టీములను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ చూపిన ఏఎస్పీ మౌనిక, టాస్క్ ఫోర్స్ సీఐ రమేష్, ఎస్సైలు మహేందర్, శివప్రసాద్, నాంపల్లి సీఐ రాజు, ఎస్సై శోభన్ బాబులను ఎస్పీ పవర్ అభినందించారు.



# ఎన్ టి పి సి ట్రాక్టర్ డ్రైవర్ల కు ఇతర చట్టబద్ధ హక్కులు, 24.000/- వేతనం ఇవ్వాలి



చిలుక శంకర్ ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి రామగుండం ఏరియా మోటార్ వర్కర్స్ యూనియన్ ఆఫీసులో ఆదివారం ట్రాక్టర్ డ్రైవర్ల అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు చిలక శంకర్ హాజరై మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో రోజు రోజుకు నిత్య అవసర సరుకుల ధరలు పెరిగిపోయి సామాన్య ప్రజలు జీవించలేనటువంటి పరిస్థితికి నెట్టబడుతున్నారు. అందులో భాగంగానే రామగుండం ఏరియా మోటార్ ట్రాక్టర్ డ్రైవర్ల యూనియన్ లో పనిచేస్తున్న డ్రైవర్లు కూడా ఉన్నారు. ఈ యొక్క డ్రైవర్లు రోజు ఉదయాన్నే వెళ్లి సాయంకాలం వరకు ట్రాక్టర్ పైన ఎండ వాన అనకుండా పని చేస్తే వారికి వచ్చే జీతం దేనికి కూడా సరిపోక రోజు రోజుకు పెరుగుతున్న ధరలకు నిత్యవసర సరుకులు కొనలేక ఇంటి అద్దెలు కట్టలేక పిల్లల స్కూల్ ఫీజులు కట్టలేక ఇంకా అనేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. ఇట్టి కార్మికులకు సంబంధిత ట్రాక్టర్ ఓనర్ అసోసియేషన్ ద్వారా ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వీరి యొక్క జీతాలు పెంచడం జరుగుతుంది. ప్రస్తుతం వీళ్ళ జీతాలు 15.100 మాత్రమే ఉన్నాయి. ఈ జీతాలతో వీరి కుటుంబాన్ని పోషించుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి కార్మికులకు గవర్నమెంట్ ఒక ప్రత్యేకమైనటువంటి శ్రద్ధ తీసుకొని వీరి కుటుంబాలకు సరిపోయే విధంగా ఒక జీవోలు విడుదల చేయాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.



అలాగే ఇట్టి కార్మికుల జీవిత బత్యాలు పెంచే ప్రక్రియలో భాగంగా ఈనెల 30వ తారీకు వరకు ఈ అగ్రిమెంట్ కాల పరిమితి అయిపోతున్నారు. అందుకోసం మళ్లీ జీతాలు పెంచుకోవాలనే ఉద్దేశంతో ఒక డిమాండ్ నోటీసు సంబంధిత ట్రాక్టర్ యజమానులకు ఇవ్వాలని తీర్మానించనైనది.

డిమాండ్స్..(1)ప్రతి కార్మికునికి నెలకు 24 వేల వేతనం ఇవ్వాలని (2). ప్రతి కార్మికునికి సంవత్సరానికి ఒక జత. యూనిఫామ్ 5000 విలువగలవి, ఒక్క రైన్ కోటు, ఒక వాన కోటు, ఒక్క జత షూ హెల్మెట్,. అలాగే చట్టపరమైన బోనస్ లీవులు. సర్వీస్ పై మరియు 5 రిన్ సబ్బులు 5 లై బాయ్ సభ్యులు, 1 ఒక తువాల, అలాగే పని ప్రదేశంలో ఏదైనా ప్రమాదం జరిగిన ఎడల పట్టి ప్రమాదానికి పూర్తిస్థాయి చికిత్స అందించి అట్టి పీరియడ్ కు వేతనం చెల్లించాలి, తో పాటు తదితర విషయాలపై డిమాండ్ నోటీసు ఇవ్వాలని తీర్మానించడం అయినది.

యాజమానులు వెంటనే స్పందించి డ్రైవర్ల వేతనాలు పెంపుదలకు ముందుకు రావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు, గుండు రాజన్న, బి కొమరన్న, తో పాటు డ్రైవర్స్ యూనియన్ నాయకులు ఎ మురళి, బి శ్రీనివాస్, సురేష్, తిరుపతి, జునుక స్వామి, సంజీవ్, రమేష్, లతోపాటు 50 మంది కార్మికులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలి

## ఈనెల 8 న హైదరాబాద్ లో జరుగు "ప్రజాధర్నా" ను జయప్రదం చేయండి

## మేరుగు చంద్రయ్య, కొల్లూరి మల్లేష్ జిల్లా నాయకులు సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

అంతర్గాం మండల కేంద్రము అంబేద్కర్ కూడలి వద్ద సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం "ప్రజాధర్నా" వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు మేరుగు చంద్రయ్య, కొల్లూరి మల్లేష్ లు మాట్లాడుతూ..బిజెపి ప్రభుత్వం "చతీస్ గడ్" రాష్ట్రంలో ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలపైన, కేంద్ర ప్రభుత్వ వివిధ విభాగాల పోలీస్ బలగాలను దింపి అమాయక గిరిజనులను హత్యలు చేపిస్తుందని, దీన్ని వెంటనే నిలిపివేయాలని సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 8.వ తేదిన రాష్ట్ర రాజధాని హైదరాబాద్ "ఇందిరాపార్క్" వద్ద "ప్రజాధర్నా" కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలియజేశారు, మోడీ బిజెపి ప్రభుత్వం, ప్రకృతి సంపదను స్వదేశీ విదేశీ కార్పొరేట్ కంపెనీలకు కారు చౌకగా కట్టబెట్టేందుకే ఆదివాసులను బలవంతంగా ఖాళీ చేయిస్తున్నారని, రాజ్యాంగం ద్వారా వారికి లభించిన హక్కులను అమలు చేయకుండా చట్టాలను తుంగలో తొక్కుతున్నారని ధ్వజమెత్తారు, ఇప్పటికైనా ఆదివాసుల జీవించే హక్కుని కాపాడాలని, ఆదివాసీల హత్యలను ఆపాలని ఎన్కౌంటర్ల పేరుతో కేంద్ర ప్రభుత్వం దారుణ మారణ ఖండను మానుకోవాలని బూటకపు ఎన్కౌంటర్లపై న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు,



అదేవిధంగా కేంద్ర హోం శాఖ మంత్రి "అమిత్ షా" 2026 మార్చి నాటికి నక్సలైట్లను నిర్మూలిస్తామని రాజ్యాంగానికి చట్టానికి వ్యతిరేకంగా, బహిరంగంగా మాట్లాడుతున్నాడని, "కోర్టు" లు దీన్ని "సుమోటో" గా భావించి కేసు నమోదు చేయాల్సి ఉందని పేర్కొంటూ, ఈ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఫాసిస్టు విధానాలకు నిరసనగా జరిగే "ప్రజాధర్నా" కార్యక్రమానికి మేధావులు, రచయితలు, కవులు, కళాకారులు ప్రజాస్వామిక వాదులతో పాటు అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ డివిజన్, మండల నాయకులు బొంతు ఆనంద్, ఆలకుంట దేవయ్య, పి రాజు, యం డి నసీరొద్దీన్, ఎన్ తిరుపతి, బి అంజయ్య, సి హెచ్ లింగయ్య, యం రాములు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం నియోజకవర్గం లో ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ వేడుకలు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ .**

.భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం రామగుండం నియోజకవర్గం లో ప్రతి మండలంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు మండలాల వారీగా అంతర్గామ్ మండలం లో గాండ్ల ధర్మపురి గారు, పాలకుర్తి మండలంలో మేరుగు నరేష్ మరియు ఎన్టిపిసి మండలంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేరుగు హన్మంత్ గౌడ్ గారు, జనగామ మండలం లో బలమూరి అమరేందర్ రావు, లక్ష్మినగర్లోని గోదావరిఖని ప్రధాన చౌరస్తా లో లాక్ష్మీనగర్ మండల అధ్యక్షులు కోడూరి రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి శ్రీమతి కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించారు.

తిలక్ నగర్ మండలం లో కోమల్ల మహేష్. 8 లైన్ కాలనీ మండలం లో సుల్వ లక్ష్మినర్సయ్య ముఖ్య అతిధులు గా పాల్గొని జెండాలు ఆవిష్కరించారు... ఈ సందర్భంగా రామగుండం నియోజకవర్గం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి మాట్లాడుతూ 45 సంవత్సరాల క్రితం ప్రారంభించిన బీజేపీ నేడు దేశ హితం కోసం పనిచేస్తూ భరత్ ని విశ్వ గురువుగా నిలబెట్టడమే లక్ష్యం గా పనిచేస్తుందని కేవలం 2 ఎంపీ సీట్లతో ప్రారంభమై నేడు అజేయ శక్తి ఎదిగి ప్రపంచానికి దిశ నిర్దేశనం చేస్తూ ప్రపంచం లో అతి పెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందని గత 11సంవత్సరాలనుండి నరేంద్ర మోడీ నేతృత్వం లో అధికారం లో వుంటూ ప్రజల ఆర్థిక పరిపుష్టి ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. మోడీ ఆలోచన విధానంతో నేడు కరోనా సమయం లో ఆపదలో దేశాన్ని రక్షించినా మహానేత అని మేకిన్ ఇండియా తో అనేక మంది యువ పారిశ్రామిక వేత్తలను తయారు చేసిన ఘనత నరేంద్రమోడీ గారిదే అని దేశంలో జాతీయ రహదారుల విస్తరణ తో ఆర్థిక అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తున్నారని, విప్లవత్మక సంస్కారణాలతో జీడీపీ రేటును పెంచారాని, స్వతంత్రం వచ్చిన దగ్గర నుండి జటిలా సమస్య అయినా కాశ్మీర్ 370 ఆర్టికల్ ని తన రాజకీయ చతురత తో పరిస్కరించారని, నిన్నటికి నిన్న వాక్ఫ్ బిల్లు ని పార్లమెంట్ లో ఆమోదింపచేసి అందరి



మన్నలను బీజేపీ నాయకత్వంలో ని %చీణూ% ప్రభుత్వామిదే అని వాజపేయ్, అద్వానీ లాంటి మహా నాయకుల మార్గదర్శనం లో కార్యకర్తల నిబద్ధదతో పనిచేస్తున్న ఏకైక పార్టీ బీజేపీ అని అన్నారు...

ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, కోమల మహేష్,పిడుగు కృష్ణ,గోగుల రవీందర్ రెడ్డి, జక్కుల నరహరి ,పెండం సత్యనారాయణ,తడగొండ నర్సన్న,కుర్ర రాజేందర్ ,మచ్చ విశ్వాస్, బియ్యాల మహేందర్,మాదరబోయిన రాకేష్,హరీష్ ,గజ్జెల భాస్కర్ ,తిరుపతి,అందె రాజ్ కుమార్ చారి, గంగ రాజు,అపర్ణ,జక్కన్న బాలు ,బూడిద హర్ష, నరేష్,బంగారి సునీల్ ,శనిగరం నాగరాజు,సుధమల్ల రమేష్,బుంగ మహేష్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

# 2 వ డివిజన్ ప్రజల ఆనందోత్సవాల మధ్యలో అంగరంగ వైభోగంగా సీతారాముల కళ్యాణం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం కార్పొరేషన్ పరిధిలోని రెండవ డివిజన్ ఇందిరమ్మ కాలనీ లో ఆదివారం ప్రజల మధ్యలో ఎంతో ఘనంగా సీతారాముల కళ్యాణం సతీష్ పూజారి ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెండవ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ పాల్గొని మాట్లాడుతూ రెండో డివిజన్ ఇందిరమ్మ కాలనీలో ఎంతో ఘనంగా ప్రతి ఏడాది శ్రీ సీతారామ కళ్యాణం జరుపుకుంటామని ఈ ఏడాది రాములవారి కళ్యాణం కు వచ్చే ప్రజల సౌకర్యం కోసం హనుమాన్ గుడి లోపల మరియు ఆవరణలో ఫ్లోరింగ్ చేయడం జరిగిందని ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీ రాముల వారి ఆశీర్వాదం మా ప్రజలపై ఉండాలని వచ్చే సీతా రామ కళ్యాణం వరకు రెండోవ డివిజన్ లో కార్పొరేటర్ గా ఎన్నుకోబడి రెండోవ డివిజన్ ప్రజలకు మరిన్ని సేవలు చేసే అవకాశం నాకు ఇవ్వాలని

శ్రీరాముల వారిని కోరుతున్నానని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాలనపై మరియు వారి కుటుంబం పైన శ్రీ రాముడి ఆశీర్వాదం ఉండాలని మడిపెల్లి మల్లేష్ కోరారు శ్రీ సీతారాముల కల్యాణంలో పాల్గొన్నా ప్రజలందరికీ మరియు ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి అహర్నిశలు కృషి చేసిన ఇందిరమ్మ కాలని నవ దుర్గా యూత్, మరియు పెద్ద మనుషులకు ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని మడిపెల్లి మల్లేష్ అన్నారు ఈ కార్యక్రమంలో రెండోవ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎన్ వి రమణ రెడ్డి, పసుల ప్రకాష్ తో పాటు ఇందిరమ్మ కాలని యూత్ మరియు పెద్దమనుషులు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## రామయ్య అదిగో అన్నయ్య సీతమ్మ రమణీయం కమనీయం సీత రాముల వారి కళ్యాణం



**ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 06(అక్షరం న్యూస్)**

ఓదెల భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగ జరుగుతా ఉంది ఈ వేడుకలను చూడడానికి ఉత్తర తెలంగాణ మహారాష్ట్ర అదేవిధంగా తెలంగాణ వివిధ జిల్లాల నుండి భక్తులు వచ్చి తిలకిస్తున్నారు స్వామివారికి ముత్యాల తలంబ్రాలు పట్టు వస్త్రాలు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సమర్పించారు అనంతరం స్వామివారి కల్యాణాన్ని సతీ సమేతంగా తిలకిస్తున్నారు ఈ సందర్భంగా ఆలయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తమ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు ఎప్పటికప్పుడు సీసీ కెమెరాలతో పరివేక్షించుకుంటూ భద్రత కట్టిన చేశారు ఆలయంలో ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా అన్ని ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులు

## గోదావరిఖనిలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 6 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

బీజేపీ 46వ ఆవిర్భావదినోత్సవం సందర్భముగా పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం గోదావరిఖని 13వ డివిజన్ విఠల్ నగర్ లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావుల రాజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని బీజేపీ జెండా ఆవిష్కరించారు. బీజేపీ నాయకులు కొమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో బీజేపీ పెద్దపల్లి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్, సెంట్రల్ ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యులు మాతంగి రేణుక,మాజీ మండల అధ్యక్షులు బోడకుంట జనార్దన్,శ్రీరాముల సత్యం,మామిడి సంపత్,అడ్డూరి రాజేష్,మంద శ్రీనివాస్ నాయకులు కుమ్మరి మల్లేష్,పిట్టల సతీష్,సల్ల వేణు రెడ్డి, వడ్డేపల్లి సదానందం, మాతంగి వరుణ్ తోపాటు బస్తి వసూలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈనెల 11న ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా జ్యోతిరావు బాపూలే విగ్రహావిష్కరణ



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సింగరేణి ఓసీపీ 5 సమీపంలో మహాత్మ జ్యోతిరావు బాపూలే విగ్రహాన్ని ఈ నెల11న ఆవిష్కరిస్తున్నారు. ఈ మేరకు బీసీ ఉద్యోగ సంఘ నాయకులు నాయకులు ఆదివారం

మన ప్రియతమ బీసీ ఉద్యమ నేత, బీసీ సంక్షేమ జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యుడ ఆర్ కృష్ణయ్య ని కలిసి ఈ నెల 11.04.2025 న మహాత్మా జ్యోతిరావు ఫూలే గారి విగ్రహావిష్కరణ మహోత్సవానికి ( స్థలం :ఓసీపీ-5 గోదావరిఖని లో) ముఖ్య అతిధిగా హాజరు కావాలని హృదయపూర్వకంగా ఆహ్వానించారు. ఆయన సహృదయం తో స్పందించి రావటానికి అంగీకరించినదుకు సింగరేణి బిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ తరుపున వారికీ హృదయపూరక ధన్యవాదాలు. ఈ కార్యక్రమానికి మన ప్రియతమ బీసీ లెసన్ ఆఫీసర్ శ్రీ పెరుమాల్ల శ్రీనివాస్ మరియు కైలాసకోటి శ్రీనివాస్(బేబీ శ్రీను),జేల్లా గజేందర్ మరియు ఇతర సింగరేణి బీసీ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ రామనవమి వేడుకల్లో పాల్గొన్న రామగుండం శాసనసభ్యులు మఖాన్ సింగ్ రాజ్ ఠాకూర్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పాలకుర్తి మండలంలోని బసంత్ నగర్ మరియు తక్కలపల్లి గ్రామాలలో ఘనంగా నిర్వహించిన శ్రీ రామనవమి వేడుకల్లో రామగుండం శాసనసభ్యులు మఖాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భక్తి శ్రద్ధలతో కూడిన ఈ వేడుకలు గ్రామస్థుల ఉత్సాహభరిత హాజరుతో విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు శ్రీరామ నవమి పురస్కరించుకొని ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. "రాముని జీవితం ఆదర్శంగా మారాలని, ధర్మాన్ని కాపాడే విధంగా ప్రతి ఒక్కరూ నడవాలని" ఆయన ఉద్ఘాటించారు. నైతిక విలువలు, ధర్మం, నిజాయితీకి ప్రతీకగా శ్రీరాముడు నిలిచారని గుర్తుచేశారు. బసంత్ నగర్ మరియు తక్కలపల్లి గ్రామాల్లో నిర్వహించిన పల్లకీ సేవ, అన్నదాన కార్యక్రమాలు, మరియు సాంస్కృతిక ప్రదర్శనలు ప్రజల మనసులను హత్తుకున్నాయి. ఈ వేడుకలను విజయవంతంగా నిర్వహించిన గ్రామ ప్రజలకు, యువతకు ఎమ్మెల్యే గారు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రత్యేకంగా ఆయన మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి పండుగలు సామాజిక సమైక్యతకు చిహ్నాలుగా నిలుస్తాయని, యువత పూర్వీకుల సంస్కృతిని, సాంప్రదాయాలను కాపాడుతూ ముందుకు సాగాలనే సందేశం" ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో పలువురు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళా సమాఖ్యలు మరియు భక్తులు భారీగా పాల్గొన్నారు.



# ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

-అతిథులుగా విచ్చేసిన ఎస్సై రాజ్ కుమార్....
-అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఆర్ఐ విద్యార్థి ఇల్లా నవీన్...





**భద్రాద్రికొత్తగూడెం,పినపాక, ఏప్రిల్ 06(అక్షరం న్యూస్):**
మండలంలోని గోపాలరావు పేట గ్రామంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. వేదమంత్రాలు నడుమ స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీరామ నామంతో భక్తులు పరవశించారు. కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన ఏడూల్ల బయ్యారం ఎస్ఐ ఇమ్మడి రాజ్ కుమార్ కు ఆలయ కమిటీ ఘన స్వాగతం పలికి సాలువాతో సత్కరించారు. సీతారాములను దర్శించుకున్న రాజ్ కుమార్ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.వారు మాట్లాడుతూ మండల ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. గోపాలరావు పేట గ్రామంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామివారి కల్యాణ వేడుకలో పాల్గొనడం సంతోషకరంగా ఉందన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీని అభినందించారు. భక్తులకు రుచికరమైన అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించిన ఎన్ఆర్ఐ విద్యార్థి ఇల్లా నవీన్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఆర్ ఐ గోపాల్, అధ్యక్షులు కూనరపు సత్యనారాయణ, బుస్సీ శ్రీనివాస్, కటకం గణేష్, బొలిశెట్టి ప్రభాకర్, ఊడుగుల రామచంద్రు, గాడుదుల కృష్ణ, కొంపెల్లినాగేశ్వరరావు, అనిపెద్ది బాబురావు, కేప సతీష్, మార్త మనోజ్, అంకతి సమ్మయ్య, పాత్రికేయులు కొంపెల్లి సంతోష్, కన్నె రమేష్ గాడుదుల దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

## మల్కాపూర్ భక్తాంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా శ్రీరామనవమి హాజరైన ఎమ్మెల్యే.. పోలీస్ కమిషనర్





**జ్యోతినగర్ ఎన్టిపిసి ఏప్రిల్6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎన్టిపిసి సమీపంలోని మల్కాపూర్ గ్రామంలోని భక్తాంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. పూజారి రుద్రపట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కళ్యాణ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ దంపతులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఓలాపు రాజయ్య జనగామ శంకర్ అబ్దుల్లా రహీం మాజీ కార్పొరేటర్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# చైతన్యపురి కాలనీలో ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన





**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

14వ డివిజన్ చైతన్యపురి కాలనీ రామగుండం మండలం లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా, ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శ్రీ మహంకాళి స్వామి ఆదేశాల మేరకు ఎన్ టి పి సి ఎస్ ఆర్ వారిచే చైతన్యపురి కాలనీ వెల్ఫేర్ సొసైటీ మరియు చైతన్యపురి కాలనీ యూత్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.. ఇందులో భాగంగా ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిధిగా కందుల సతీష్ మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వారు మాట్లాడుతూ డాక్టర్ సాయి గణేష్ , డాక్టర్ భాను ప్రసన్న , అన్వర్ మరియు వారి వైద్య బృందంతో గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు చేసి దాదాపు ?4000 విలువగల ప్రోటీన్ పౌడర్ మరియు మందులు ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా అనేక రకాల జబ్బులకు చిన్నపిల్లల నుండి ముసలి వాళ్ళ వరకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆ సంబంధిత మందులు కూడా ఇవ్వడం జరిగింది. అని తెలియ జేస్తూ చేతన్య పూరి కాలనీ వాసులు సద్వినియోగపరుచుకోవని చెప్పాడం జరిజింది దీనికిగాను చైతన్యపురి కాలనీ ప్రజలందరూ డాక్టర్లకు మరియు వారి బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమానికి కందుల సతీష్ కన్నూరి శంకర్ , ఎండి గౌస్ , కన్నూరి తిరుపతి గారు, రేణిగుంట్ల సురేష్ పాల్గున్నారు
ఈ కార్యక్రమమును విజయవంతం చేసిన వారందరికీ చైతన్యపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు యూత్ సభ్యులు అందరూ ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎన్టిపిసి టౌన్షిప్ లో ఘనంగా శ్రీరామన వేడుకలు





**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎన్టిపిసి టౌన్షిప్ లోని అభయాంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం అత్యంత వైభవంగా శ్రీరామ కళ్యాణ వేడుకలు నిర్వహించారు ఆలయ పూజారులు వామనశర్మ శ్రీకాంత్ శర్మ ఆధ్వర్యంలో కళ్యాణ ఘట్టం జరిగింది. ఈ కళ్యాణ వేడుకలలో రామగుండం ఎంపీటీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత దంపతులు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జా దంపతులు జనరల్ మేనేజర్లు అధికారులు హాజరయ్యారు. ఈ కళ్యాణ వేడుకల సందర్భంగా సుమారు 3000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

# మత సామరస్యానికి ప్రతీక లొంకకేసారం గ్రామం

-హిందూ సంప్రదాయ పండుగలలో ముస్లింల సహకారం
-గత ఆరు ఏళ్లుగా వైభవంగా రాములోరి కళ్యాణం



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 05 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం లొంకకేసారం గ్రామ నడిబొడ్డున నిర్మించిన ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారామ కళ్యాణం వైభవంగా నిర్వహించారు. 10 సంవత్సరాల క్రితం నిర్మించిన ఆలయంలో ఆరు సంవత్సరాల నుండి గ్రామస్తులు అందరూ కలిసి ప్రతి దైవ కార్యక్రమం సంతోషంగా, వైభవంగా జరుపుకుంటారు. మత సామరస్యానికి ప్రతీకగా లొంకకేసారం గ్రామం చెప్పవచ్చు. తెలంగాణ ఏర్పడిన తదుపరి ఏర్పడిన చిన్న నూతన గ్రామ పంచాయతీ మొదటి సర్పంచిగా ఎన్నికైన ముస్లిం మతానికి చెందిన ఎండి మంజూరుతో పాటు, ఇతర ముస్లిం గ్రామస్థులు ప్రతి హిందూ పండగ, పూజలు, ఉత్సవాలలో లొంకకేసారం గ్రామ ప్రజలలో మమేకమై అన్ని రకాలుగా సహకరిస్తుంటారు. యధావిధిగా ఈ సంవత్సరం కూడా జరిగే ఉత్సవాలలో పాల్గొన్న భక్తులు గ్రామ ప్రజలందరికీ అన్నప్రసాద వితరణ నిర్వహించారు. గ్రామంలోని ప్రజలందరూ పాల్గొని కార్యక్రమం ఖర్చులకు తమ వంతు శక్తికొలది ధన, వస్తు రూపేనా చందాలు పోగేసుకుని సంతోషంగా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. ఈయేడు కూడా ఆలయ పూజారి కోవెల శ్రీనివాసాచార్యులు, అర్చకులు కంజర్ల వేణుగోపాలచార్యులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా, వేద మంత్ర ఉచ్చరణలతో వైభవంగా సీతారాముల కళ్యాణం నిర్వహించగా ఒజ్జ స్వర్ణలత-సురేష్ దంపతులు రాముని తల్లి తండ్రులుగా, వీరవేని సౌందర్య-శ్రీనివాస్ దంపతులు సీతాదేవి తల్లితండ్రులుగా వ్యవహరిస్తూ వైభవంగా కళ్యాణం నిర్వహించారు. గ్రామ ప్రజలందరూ వేదిక ముందు కూర్చుండి ఆలయ కమిటీ సేవకులు అందించిన రామరసం సేవిస్తూ కళ్యాణం అయ్యేంతవరకు భక్తిశ్రద్ధలతో తిలకించి, కళ్యాణం అనంతరం స్వామివార్లను దర్శనం చేసుకుని కట్న కానుకలు సమర్పించుకొని, అక్షింతలు తీసుకొని, ప్రసాద భోజనాలు స్వీకరించారు.

## పేదవారి కోసం ఉచిత కంటి ఆపరేషన్ లు

- వనం రామచందర్ రావు

-లద్నపూర్ లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 06 అక్షరం న్యూస్:**
లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటనరీ కాలనీ , రేకుర్తి కంటి ఆసుపత్రి కరీంనగర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో మాజీ ఎంపీటీసీ ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు వనం రాంచందర్ రావు సహకారంతో తేది.07 ఏప్రిల్ 2025 సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు లద్నపూర్ గ్రామంలోనీ గ్రామ పంచాయతి భవనం నందు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ వైద్య శిబిరంలో కంటి చూపులో లోపాలున్న వారికి డాక్టర్లచే పరీక్ష చేయించి వారిలో మోతే బిందు (కంటిలో శుక్లాలు) ఉన్నవారిని గుర్తించి ఆపరేషన్ అవసరమైన వారిని వెంటనే రేకుర్తి కంటి ఆసుపత్రికి ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తూ కరీంనగర్ తీసుకువెళ్లి రేకుర్తి కంటి ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్ చేయించబడును. అలాగే ఆసుపత్రి నందు భోజనం, వసతి, కంటి అద్దాలు, మందులు ఉచితంగా ఇవ్వబడును. బయట కార్పొరేట్ ఆసుపత్రిలో ఇట్టి ఆపరేషన్ కి 15 నుండి 20వేల రూపాయలు ఖర్చు అవుతుంది కానీ పేదవారికి సహాయం చేయాలని సంకల్పంతో లయన్స్ క్లబ్ మరియు రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సహకారంతో కేవలం 220 రూపాయలకే ఇట్టి ఆపరేషన్ చేయించడం జరుగుతుంది. కావున రామగిరి మండల ప్రాంత ప్రజలు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతూ కంటి ఆపరేషన్ కి వచ్చి వారు తమ వెంట ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డ్ ,మొబైల్ ఫోన్, బ్లాంకెట్ వెంట తీసుకొని రాగలరు మరియు రక్త పరీక్షల నిమిత్తము 220 రూపాయలు తెచ్చుకోగలరని కోరారు. మరిన్ని వివరాలకు గంట వెంకటరమణ రెడ్డి 9849655990, డాక్టర్ శరణ్య మారుతి యాదవ్ 9014255745 లను సంప్రదించాలని తెలిపారు.

# క్రికెట్ విజేత రిలే సి వన్ ఇంక్లైన్ ఉద్యోగులు.

## టోర్నమెంట్ లో పాల్గొన్న జట్ల కు ట్రోఫీ లను అందించిన ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్.



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె వన్ ఇంక్లైన్ ఉద్యోగులు 7 జట్లు 14 లీగ్ మ్యాచ్ లలో ఆడిన అనంతరంఆదివారం రోజున ఫైనల్ మ్యాచ్ గోదావరిఖని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించడం జరిగిందని టోర్నమెంట్ నిర్వాహకులు సిర్ర మల్లికార్జున్, వినయ్ కుమార్, రమేశ్ కుమార్, లు పేర్కొన్నారు. ఆదివారం జరిగిన ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ లో జిడికె వన్ ఇంక్లైన్ కు చెందిన రిలే ఏ మరియు రిలే సి ఉద్యోగుల జట్లు పాల్గొన్నాయని వారు తెలిపారు. ఈ ఫైనల్ మ్యాచ్ లో రిలే సి జట్టు విజయం సాధించిందని , వారికిమొదటి బహుమతి కింద 15000/- ,రెండో బహుమతి కింద 10000/- విలువ గల ట్రోఫీస్ ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు. జిడికె వన్ ఇంక్లైన్ ఉద్యోగులకు ఉత్సాహపరుస్తూ ఈ టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ టోర్నమెంట్ లో విజయం సాధించిన జట్టు కు గుర్తింపు సంఘం ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ట్రోఫీ లను అందజేయడం జరిగింది. మ్యాచ్ ప్రారంభానికి ముందు ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషంలు మాట్లాడగా,ఏఐటియుసి వైస్ ప్రెసిడెంట్స్ సంకె అశోక్, మాదన మహేష్, పిట్ సెక్రటరీ మానాల శ్రీనివాస్, నాయకులు గుర్రం ప్రభుదాస్ తో పాటు వివిధ సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ టోర్నమెంట్ కు స్పాన్సర్స్ గా వన్ ఇంక్లైన్పంపు డ్రైవర్ మేకల నాంపల్లి, ట్రామర్ జక్కుల శంకర్, ఐఎన్టీయుసి ఫిట్ సెక్రెటరీ సుంకరి నారాయణ, సహాయ కార్యదర్శి కే రమేష్ , సిఐటియు పిట్ సెక్రటరీ డి సురేష్, హెచ్ .ఎం.ఎస్ ఫిట్ సెక్రటరీ ఎమ్ రామచందర్,టిబిజికెఎస్ ఫిట్ సెక్రెటరీ బి సాయి లు సహకారం అందించారని వారు పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు మల్లికార్జున్ భరత్, సతీష్, సంతోష్, చంద్ర శేఖర్, రమేశ్, చంద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన్ మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా ప్రతీ పేదవాడికి సన్న బియ్యం అందజేత

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ప్రధాన్ మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా ప్రతీ పేదవాడికి 5 కిలోల సన్న బియ్యం ఉచితంగా అందజేస్తుందని బిజెపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి తెలియజేసారు..
గోదావరిఖని లోని పలు రేషన్ శాపులని సందర్శించి మోడీ చిత్రపటాన్ని రేషన్ షాపు ముందు ఉంచాలని డిలర్లని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న 5కిలోల ఉచిత బియ్యానికి కేవలం ఒక కిలో బియ్యాన్ని అందజేస్తూ మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే అందజేస్తుందని అబద్ధపు ప్రచారం చేస్తుందని అన్నారు..కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచార తీరును చూస్తుంటే సొమ్మొకరిది సోకొకరిది అన్నట్టు ఉందని ఎద్దేవా చేసారు...లబ్ధిదారులకు మోడీ అందజేస్తున్న ప్రభుత్వ పథకాల గురించి వివరించి రేషన్ షాపు ముందు మోడీ చిత్రపటాన్ని పెట్టేవరకు రేషన్ షాపు నుండి వెనుదిరిగి వెళ్ళేది లేదని డీలర్లను హెచ్చరించారు...ఈ కార్యక్రమంలో వారి వెంట బిజెపి నాయకులు కోమల మహేష్,కొండపర్తి సంజీవ్,మచ్చ విశ్వాస్ , ఆకాశ్,రంజిత్ ,కుర్ర రాజేందర్ మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## మల్లాపూర్ లో ఘనంగా శ్రీ రామ నవమి వేడుకలు

**కరీంనగర్, తిమ్మాపూర్ ఏప్రిల్ 06 (అక్షరం న్యూస్)**
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ లో ఆదివారం శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతా రామాంజనేయ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి సీతారాముల కల్యాణాన్ని తిలకించారు. అనంతరం కమిటీ నిర్వాహకులు కళ్యాణానికి వచ్చిన భక్తులకు ఆలయ ఆవరణంలో అన్నదాన కార్యక్రమ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు , వివిధ పార్టీల నాయకులు, ఆంజనేయ మాలా దారణ స్వాములు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు..

### సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ.

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ వైరా 6 (అక్షరంన్యూస్)**



సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సంతాపం ప్రకటించింది. విద్యార్థి, యువజన ఉద్యమాలలో చురుకుగా పాల్గొని కార్మిక నేతగా ఎదిగిన ఎర్ర శ్రీకాంత్, సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడిగా, అనంతరం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పార్టీకి విశిష్ట సేవలు అందించారు. మధురైలో జరుగుతున్నా సిపిఐ(ఎం) అఖిలభారత మహాసభలకు ప్రతినిధిగా హాజరై ఉండగా ఆదివారం ఆకస్మికంగా గుండెపోటు రావటంతో మృతిచెందారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ తీవ్ర దిగ్భ్రాంతితో సంతాపం ప్రకటించింది. ఖమ్మం నగరంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ఎన్నో ప్రజా ఉద్యమాలకు ఆయన నాయకత్వం వహించారని, కార్మిక పక్షపాతిగా అనేక నిర్బంధాలను ఎదుర్కొంటూ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలూ కృషి చేశారని కమిటీ పేర్కొంది. యర్రా శ్రీకాంత్ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మం నియోజకవర్గం నుంచి సిపిఐ(ఎం) పార్టీ అభ్యర్థిగా పోటీ చేసినట్లు గుర్తుచేశారు. యర్రా శ్రీకాంత్ మృతికి వారు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# క్రైస్తవుల ఐక్యతను చాటి చెబుదాం..

### మనుషులు పరమత సహనం కలిగి ఉండాలి...

### రన్ ఫర్ జీసస్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 6 (అక్షరంన్యూస్)**

క్రైస్తవుల ఐక్యత చాటి చెప్పవలసిన అవశ్యకత ఎంతైనా ఉందని అసోసియేషన్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ పి ఎనోష్ కుమార్ అన్నారు. ఆదివారం పట్టణములో టిజిఎం వర్షిప్ సెంటర్ నందు రన్ ఫర్ జీసస్ వాల్ పోస్టర్ను రాష్ట్ర అధ్యక్షులు ఎనోష్ కుమార్, ప్రేయర్ సెల్ జిల్లా అధ్యక్షులు టి నిర్మల్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి దర్నాసి బాలరాజు తో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వ మానవాళి పాపమును పరిహరించడానికి ప్రభువైన యేసుక్రీస్తు వారు కల్వరి సిలువలో మరణించి తిరిగి లేచుట ద్వారా శుభప్రదమైన నిరీక్షణ మానవాళికి అనుగ్రహించబడింని అన్నారు. ఏసుక్రీస్తు వారి బోధలు ప్రేమ, సంతోషం, సమాధానం తెలియజేసేవిగా ఉన్నాయని అన్నారు. మనుషులందరూ ఆ బోధలు అనుసరించుట ద్వారా సంఘంలో, సమాజంలో ప్రేమ, సంతోషము, సమాధానం కలిగి ఉండడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. సమాజంలో మనుషులందరూ పరమత సహనం కలిగి ఉండాలని కోరారు. మతాల పేరట జరుగుతున్నటువంటి దాడులు, అరాచకాలు ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. మతాలను అడ్డుపెట్టుకొని సమాజంలో అరాచకాలు సృష్టించే వారిని ఖండించవలసిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. సమాజంలో శాంతి సౌభ్రాతృత్వము వెల్లివెరిసే విధంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని కోరారు. మండలంలో ఉన్న క్రైస్తవ ప్రజలు, సంఘ నాయకులు, మత పెద్దలు, బోధకులు అందరు ఈనెల 19న జరిగే రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమములో మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు,మండల అధ్యక్షులు ఎబినేజర్, టి.సంజీవరావు,జాన్ పరం జ్యోతి,దయాకర్,మహేష్,తిమొతి,సుందర్ రాజు, జీవన్ కుమార్,రాజశేఖర్, ఎసోబు పలువురు పాల్గొన్నారు.

## పేదోడి ఇంట్లో రామగుండము శాసన సభ్యుడి సన్న బియ్యం భోజనంలి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండము శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదివారం రాత్రి స్థానిక 41వ డివిజన్ లో పర్యటించారు. ఈ సందర్భంగా సన్నబియ్యం లబ్ధిదారుడి ఇంట్లో భోజనం చేశారు. వారి కష్టసుఖాల గురించి అడిగి తెలుసు కున్నారు. సన్నబియ్యం లబ్ధిదారుల కుటుంబంతో సహపంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే. లబ్ధి దారు కుటుంబం యోగ క్షేమాలు అడిగి తెలుసు కున్నారు. సన్నబియ్యం ఎలా ఉన్నాయంటూ కుటుంబ సభ్యురాలు తులసమ్మను ఆరా తీశారుదొడ్డు బియ్యం పంపిణీ చేసినపుడు అసలు తీసుకునేందుకే ఆసక్తి చూపేవాళ్లం కాదని స్వప్నమ్మ సమాధాన మిచ్చింది. ఇప్పుడు సన్నబియ్యం ఇవ్వడంతో కుటుంబానికి ఉపయోగంగా ఉంటుందని సంతోషం వ్యక్తం చేసింది. 200 యూనిట్స్ ఉచిత కరెంట్, రూ. 500 గ్యాస్ సిలిండర్ పథకాలు అందుతున్నాయా అని మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆరా తీశారు. ఉచిత బస్సు ప్రయాణం తమకు ఎంతో ఉపయోగ పడుతుందని స్వప్నమ్మ సంతోషం వ్యక్తం చేసింది. ఈ పథకం కింద రేషన్ లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం ప్రభుత్వం పంపిణీ చేయనుంది. ఇంకా ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు ఫజల్,యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ కుడిదల శివ,%బాజ% సెల్ డివిజన్ అధ్యక్షులు కమ్మగిరి సంపత్,సీనియర్ నాయకురాలు ఉమారాణి,మాజీ కౌన్సిలర్ దేవకర్ణ,ఖమర్,దద్దు,నిషత్, శ్రీనివాస్ నారాయణ,డాక్టర్ సదానందం,వనజ,అభిలాష,రాజేశం,డివిజన్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు..

### రామనామ జపంతో హెూరెత్తిన దేవాలయాలు..

### కళ్యాణం తిలకించేందుకు పోటెత్తిన భక్తులు.. భక్తులకు మహా అన్నప్రసాద కార్యక్రమం..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ / ఏప్రిల్ వైరా 6 (అక్షరంన్యూస్)**

వైరా మండలంలో అన్ని గ్రామాలలో శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని వాడవాడల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా జరిగింది. వైరా శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో అత్యంత వైభవపీతంగా స్వామి వారి కళ్యాణం మంత్రోచ్ఛరణతో ఘనంగా కళ్యాణ నిర్వహించారు మండలంలోని గొల్లపూడి శ్రీ పులిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వైరా శిరిడి సాయిబాబా మందిరం శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రం సోమవరం దాసాంజనేయ స్వామి దేవాలయంలో కళ్యాణం నిర్వహించారు అన్ని దేవాలయాల్లో రామనామ జపంతో భక్తులు హెూరెత్తించారు కళ్యాణం తిలకించేందుకు భక్తులు పోటెత్తారు స్వస్తిశ్రీ వ్యవహారిక చాంద్రమానైన శ్రీ విశ్వా వసు నామ సంవత్సరం చైత్ర మాస శుద్ధ నవమి పునర్వసు నక్షత్ర యుక్త అభిజిత్ లగ్నం సుముహూర్తమున అయోధ్య నగరాధీశులు శ్రీ దశరథ మహారాజు జేష్ట పుత్రుడు శ్రీరామచంద్రమూర్తికి మిధుల నగరాధీశులు శ్రీ జనక మహారాజు జేష్ట పుత్రిక శ్రీ సీతాదేవితో ఆదివారం మధ్యాహ్నం 12 గంటల ఐదు నిమిషాలకు దేవాలయాల్లో కళ్యాణం నిర్వహించారు గ్రామీణ ప్రాంత ప్రజల తమ గోవులను ఎద్దులు గొర్రెలను దేవాలయం ప్రాంగణం చుట్టూ తిప్పి పూజలు నిర్వహించారు. శ్రీ కోదండ రామస్వామి దేవాలయం శ్రీ శిరిడి సాయిబాబా మందిరం లో భాజా భజంత్రీలు సందడితో రాములోరీ కళ్యాణం కమనీయంగా కన్నుల పండుగ జరిగింది ఈ అపురూప దృశ్యాన్ని కనులారా తిలకించేందుకు భక్తులు దేవాలయాల్లో పోటీత్తారు. శ్రీరామ జై రామ జై జై రామ అంటూ శ్రీరామ నామస్మరణతో ఎటు చూసినా జై శ్రీరామ్ జై శ్రీరామ్ అనే నామ జపంతో భక్తజనం సందోహం పులకించింది శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో మిట్టపల్లి నాగేశ్వరరావు ( గోల్డ్ షాప్) అనురాధ దంపతులు మిట్టపల్లి జగన్మోహన్రావు మహాలక్ష్మి దంపతులు మిట్టపల్లి శ్రీనివాసరావు మంజుల దంపతులు శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో నంబూరి రామారావు శ్రీదేవి దంపతులు లగడపాటి బోస్ దంపతులు, రాయల శ్రీనివాసరావు రోజా దంపతులు పీటల మీద కూర్చొని కళ్యాణం నిర్వహించారు శ్రీ కోదండ రామాలయంలో స్వచ్ఛంద సంస్థ శ్రీ వైష్ణవి ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మజ్జిగ వాటర్ ప్యాకెట్లను అందించారు భక్తులకు ప్రసాదాలను సాకేత్ కృష్ణ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ పెరుమాల కృష్ణమూర్తి పద్మావతి దంపతులు అందించారు గొల్లపూడి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రం గొల్లగూడెం కోదండ రామాలయంలో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు షిరిడి సాయిబాబా మందిరంలో మూడు ప్రత్యేక కౌంటర్లలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఏడు నూతల బుచ్చి రామారావు రంగా సత్యనారాయణ చెరుకూరు శ్రీనివాసరావు అబ్బూరి రమేష్ బాబా మందిరం చైర్మన్ పొడపాటి నాగేశ్వరరావు కమిటీ సభ్యులు మాదినేని దుర్గాప్రసాద్ మిద్దె సుబ్బారావు నల్లమోతు వెంకటేశ్వరరావు తల్లపరెడ్డి గోపాలకృష్ణారెడ్డి అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు గొల్లగూడెం రామాలయంలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ఉంద్రు శ్యాం బాబు లగడపాటి ప్రభాకర్ రావు తోటకూర శ్రీకాంత్ గంగవరపు కిషన్ రాయి కళ్యాణంలో పాల్గొని అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు కట్టా కృష్ణార్జునరావు మిట్టపల్లి సత్యంబాబు మిట్టపల్లి కిరణ్ కుమార్ డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి కొప్పురావూరి శబరినాథ్ శ్రీరామనేని శ్రీనివాసరావు వైరా సర్కిల్ ఇన్స్పెక్టర్ సాగర్ దంపతులు ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు దంపతులు ఈవో ఎస్ వై డి ప్రసాద్ మేనేజర్ శ్రీనివాసరావు తదితరులు కళ్యాణ మహెూత్సవంలో పాల్గొన్నారు.





## కోదండ రామాలయం లో శ్రీ సీతారాముల కళ్యాణ మహెూత్సవాల్లో పాల్గొన్న శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 6 .పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

శ్రీరామనవమి మహెూత్సవాన్ని పురస్కరించుకొని, గోదావరిఖని కోదండ రామాలయం ఘనంగా నిర్వహించబడిన శ్రీ సీతారాముల కళ్యాణ మహెూత్సవాల్లో రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ దంపతులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో శ్రీరాములవారి కళ్యాణోత్సవాన్ని ప్రత్యేకంగా నిర్వహించగా, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై భక్తి మయమైన వాతావరణాన్ని సృష్టించారు. శ్రీ సీతారాముల కల్యాణాన్ని కన్నుల పండువగా వీక్షించిన భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే శ్రీరాముని జీవితం ధర్మ నిష్ఠకు ప్రతీకగా నిలుస్తుందని, నేటి యువత ఆ ఆదర్శాల ద్వారా స్ఫూర్తి పొందాలని పిలుపునిచ్చారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ఇలాంటి ఉత్సవాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మహంకాళి స్వామి గట్ల రమేష్ బొంతల రాజేష్ పాత పెల్లి ఎల్లయ్య రాజిరెడ్డి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు

### యర్రా శ్రీకాంత్ మృతి పట్ల

# మాజీ ఎంపి నామ విచారం..

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 6 (అక్షరంన్యూస్)**



ఖమ్మం జిల్లా సీపీఎం పార్టీ సీనియర్ నాయకుడు యర్రా శ్రీకాంత్ ఆకస్మిక మరణం పట్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు విచారం వ్యక్తం చేశారు. యర్రా శ్రీకాంత్ మరణ వార్త తెలసిన నామ ఆదివారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. తన రాజకీయ జీవితంలో క్రమశిక్షణ, నిబద్ధతతో ముందుకెళ్లిన నాయకుడు శ్రీకాంత్ అని నామ పేర్కొన్నారు. సీపీఎం సిద్ధాంతాలకు అంకితభావంగా పని చేస్తూ ఖమ్మం త్రీ టౌన్ ప్రజల సమస్యలపై పోరాడుతూ, వాటి పరిష్కారానికి ఎప్పుడు ముందు వుండేవారు అని తెలిపారు. శ్రీకాంత్ మరణం బాధాకరమని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు.

## ఆకలి తీర్చని అన్నదానం పస్తులతో భక్తులు ఇంటి దారి




**ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 06(అక్షరం న్యూస్)**



భక్తుల ఆకలి తీర్చని అన్నదానం ప్రతి సంవత్సరం ఇదే తంతు ఓదెల భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణం సందర్భంగా స్థానిక సినీ డైరెక్టర్ సంపత్ నంది తన సొంత ఖర్చులతో నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో 30 శాతం మందికి అన్నదానం లభించలేదు ఆకలితో బాధపడుతూ ఇంటికి తిరిగి ప్రయాణమయ్యారు ప్రతిసారి ఆలయంలో ఇదే తంతు జరుగుతా ఉంది మరి భక్తులను అంచనా వేయడంలో తప్పు జరుగుతుందా వంట చేసిన దానికంటే అధికంగా భక్తులు వస్తున్నారా అర్థం కావడం లేదు దరిదాపు ఎప్పుడు అన్నదానం నిర్వహించిన ఇదే పరిస్థితి కొనసాగుతుందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అధికారులు ఇప్పటికైనా పరిస్థితులను అర్థం చేసుకొని అచ్చిన భక్తులకు అనుగుణంగా సామాగ్రిని తీసుకొచ్చి అన్నదానం గనుక చేస్తే ఇలాంటి ఇబ్బందులు ఉండయని ఆలయానికి వచ్చే భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు స్వామివారి కళ్యాణం చూసేందుకు పస్తులతో ఉండి చివరికి అన్నదానం కాడికి చేరేవరకు ఆ తతంగం కాస్త ముగియడంతో ఏం చేయాలో అర్థంకాక ఖాళీ కలుపుతూ ఇంటిదారి పట్టామని కొంతమంది భక్తులు అంటున్నారు

## ముత్యాలమ్మ తల్లి ,బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమకు 25,000 రూ” విరాళంగా అందజేసిన..మానస నాని, మట్టా ప్రసాద్



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 6 (అక్షరంన్యూస్)**

మేడిశెట్టివారిపాలెం ఎక్స్ రోడ్ గ్రామమునందు జరుగుతున్న ముత్యాలమ్మ తల్లి ,బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమునకు తెలంగాణ రాష్ట్ర టిజీ ఐడిసీ మువ్వా విజయబాబు 25,000 రూ” విరాళంగా ఇచ్చారు. ఆ విరాళమును మానస నాని, మట్టా ప్రసాద్ ల చేతులమీదుగా ప్రతిష్ఠ నిర్వాహకులకు అందజేశారు

# సాయి ప్రగతి విద్యానికేతన్‌లో ఘనంగా కిడ్ కాన్వెంట్ వేడుకలు





**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఏప్రిల్ 06 అక్షరం న్యూస్:** రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని సాయి ప్రగతి విద్యానికేతన్ ( స్ పీ వి కిడ్స్ కాన్వెంట్ ) లో శనివారం రాత్రి అభినందన్-2 కె 25 వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి అతిథులు మాట్లాడుతూ ఇంత మారుమూల గ్రామం లో కార్పొరేట్ తరహా విద్యను అన్ని హంగులతో అతి తక్కువ ఫీజులకు అందిస్తున్నందుకు ఈ పాఠశాల మేనేజ్ మెంట్ ను అభినందించారు. అదే విధంగా సాయి ప్రగతి విద్యానికేతన్ ఫౌండర్ అయిన శ్రీ ముత్తే చంద్రమౌళి ని విద్యా విశిష్ట రత్న పేరు తో కార్యక్రమ అతిథులతో పాటు వారి పూర్వ విద్యార్థిని, విద్యార్థులు కలసి ఘనంగా సన్మానించడం జరిగింది. సన్మాన గ్రహీత మాట్లాడుతూ తన 36 ఏండ్ల ఉపాధ్యాయ వృత్తి లో ఎందరో విద్యార్థులను చక్కగా తీర్చిదిద్ది, ఇప్పుడు వారిని ఉన్నత స్థానాలలో చూస్తున్నందుకు చాలా సంతోషంగా ఉన్నదని, తన జీవన ప్రయాణం లో సంపాదించుకున్న ఆస్తులు వీరేనని తెలిపారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో పని చేస్తున్న నవీన అనే ఉపాధ్యాయిని వారి భర్త నరేష్ ను కోల్పోవడం జరిగింది. అట్టి నవీన ఉపాధ్యాయినికి మరియు వారి పిల్లలకు మనోధైర్యం కల్పిస్తూ పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు మేనేజ్ మెంట్ వారు అందరూ కలసి వారికి 40,000/- రూ.లు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంట్ శ్రీ చందుపట్ల తిరుపతి రెడ్డి గారు, ట్రస్మా రాష్ట్ర సెక్రటరీ అరకాల రామ చంద్ర రెడ్డి , రామగిరి మండల విద్యాధికారి ఏ.కొంరయ్య , సాయి ప్రగతి విద్యానికేతన్ ఫౌండర్ ముత్తె చంద్రమౌళి ,ట్రస్మా పెద్దపల్లి జిల్లా నాయకులు అంజా రెడ్డి , ట్రస్మా రామగుండం నాయకులు సమ్మారావు , శ్రీనివాస్ రెడ్డి , సాయిరాం గార్డెన్స్ అధినేత ఐలి మధు , కృష్ణవేణి వికాస్ కళాశాల అధినేత రవి కుమార్ , ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ , డైరెక్టర్ రంజిత్ రెడ్డి , పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు మరియు పోషకులు పాల్గొన్నారు. ఇంత మంచి కార్యక్రమం పాఠశాలలో నిర్వహించినందుకు పాఠశాల పూర్వ విద్యార్థులు మరియు పోషకులు హర్షం వ్యక్తం చేశారు.

## సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొని, సీతా రామచంద్ర స్వామి లకు ప్రత్యేక పూజలు..

### ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు అడపా అనిల్ చౌదరి





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్/ఏప్రిల్ తల్లాడ/ 6 (అక్షరంన్యూస్)** శ్రీరామ నవమి సందర్భంగా తల్లాడ మండల పరిధిలోని వెంగన్నపేట,నూతనకల్, పాత మిట్టపల్లి,కూర్మవల్లి గ్రామాలలో రామాలయంలో ఏర్పాటు చేసినటువంటి సీతారాముల కళ్యాణ మహోత్సవానికి హాజరైన ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ నాయకులు అడపా అనిల్ చౌదరి సీతారాముల కళ్యాణాన్ని విక్షించి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాబు రెడ్డి, చారి, గ్రామ కమిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వారాల అజయ్, తోటకూర శ్రీకాంత్, వీరబాబు,భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ లో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

### భారీగా తరలివచ్చిన రామభక్తులు. పట్టు వస్త్రాలు సమర్పించిన పాలకమండలి.







**హుస్నాబాద్ /సిద్దిపేట ఏప్రిల్ 06(అక్షరం న్యూస్ )** సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని హుస్నాబాద్ పట్టణంలోని ప్రధాన ఆలయాల్లో సీతారాముల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. ఉదయం10.30 గంటలకు కల్యాణోత్సవం ప్రారంభమయ్యింది. ముందుగా స్వామి వారికి పల్లకీ సేవ నిర్వహించారు. అనంతరం పాలక మండలి ఆధ్వర్యంలో స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఆ తర్వాత కల్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. హుస్నాబాద్ లోని శివాజీ నగర్ హనుమాన్ దేవాలయం నందు, మరియు శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి ఆలయం, ఆర్యవైశ్యుల సంఘం ఆధ్వర్యంలో, శ్రీ వెంకటేశ్వర ఆలయంలో నిర్వహించిన వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.ఆలయంలో నిర్వహించిన కల్యాణోత్సవానికి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. నిర్ణయించిన ముహూర్తానికి కళ్యాణాన్ని వేద పండితుల మంత్రోచ్చారణాల మధ్య, రాములవారు, సీతమ్మ మెడలో మాంగల్య ధారణ చేశారు.భక్తులు శ్రీరామ నామం పట్టిస్తూ సీతారాములను దర్శనం చేసుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాదం వితరణ చేశారు. సీతారాముల కల్యాణం ఉత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు హాజరై కల్యాణాన్ని తిలకించారు.

# మైసయ్య్య చూపు సజీవం

**ఓదెల/పెద్దపల్లి ఏప్రిల్ 06(అక్షరం న్యూస్)** ఓదెల మండలంలోని కొమిర గ్రామానికి చెందిన రాచర్ల మైసయ్య అనారోగ్య కారణాల వల్ల మృతి చెందాడు మృతుడినేత్రదానం చేసి ఇద్దరికి చూపులు ప్రసాదించారు అదేవిధంగా నేత్ర అవయవ దానంపై - అవగాహన కల్పించిన జాతీయ కార్యదర్శి మేర్గుభీష్మాచారి, కొంద్ర ,వేణు- నేత్రదానానికి ముందుకు వచ్చిన మాజీ ఎంపీటీసీ కుటుంబంఓదెల మండలం కొమరె గ్రామానికి .రాచర్ల మైసయ్య (72) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. ఆయన నేత్రాలు దానం చేస్తే మరో ఇద్దరు అందులకు చూపును ప్రసాదించవచ్చని, మృతుని కుటుంబానికి... జాతీయ కార్యదర్శి మెరుగు భీష్మాచారి,అవగాహన కల్పించారు. దీంతో స్పందించిన కుటుంబ సభ్యులు మైసయ్య నేత్రాలను దానం చేయడానికి ముందుకు వచ్చారు. సమాచారం తెలుసుకున్న సదాశయ ఫౌండేషన్ మండల అధ్యక్షులు. కొంద్ర వేణు చొరవ తీసుకొని, సకాలంలో ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ గాజుల సతీష్. సహకారంతో మృతిని నేత్రాలను సేకరించి హైదరాబాదుకు తరలించారు. ఈ సందర్భంగా నేత్రదానం చేయడానికి అంగీకారం తెలిపి ముందుకు వచ్చిన మృతిని కుమారులు.రాజు. సతీష్ కోడలు రామ, కూతుర్లు, లావణ్య,మమత. అల్లుడ్లు, నారాయణ, సుదర్శన్ తోపాటు నేత్రదానం చేయించేలా కుటుంబ సభ్యులను ఒప్పించిన.డా.వేణు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయకార్యదర్శి భీష్మాచారి, కె.ఎస్.వాసు. క్యాతం మల్లేశం. మేరుగు.సారంగం.క్యాతం వెంకటేశ్వర్లు. అల్లం సతీష్ ఇప్పనపల్లి.వెంకటేశ్వర్లు.బైరివినోద్.నవీన్ తదితరులు అభినందించారు. దుఃఖంలో కూడా తండ్రి నేత్రాలను దానం చేసి గ్రామంలో ఆదర్శంగా నిలిచారని కుటుంబ సభ్యులను కొనియాడారు.



## కాశీ విశ్వేశ్వర ఆలయంలో రాములోరి పెళ్లి



**జనగామ జిల్లా / రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) ఏప్రిల్06:** మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ వెనుక గల కాలనీలోని కాశీ విశ్వేశ్వర దేవాలయంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ వ హెూత్సవాన్ని ఆర్యవైశ్య సంఘం నాయకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణానికి పోకల కృష్ణమూర్తి-సుజాత, దుద్దిళ్ల రాజేందర్-కళ్యాణి దంపతులు పట్టు వస్త్రాలు, పుస్తెమట్టెలతో పాటు తలంబ్రాలు సమర్పించారు. కార్య క్రమంలో పోకల శివకుమార్, కూరెళ్ల పెద్దఉపేందర్, బెల్లె నాగన్న, బచ్చు చిరంజీవులు, గందె రవి, శ్రావణ్ కుమార్, లిరిల్ క మార్, కూరెళ్ల వేదకుమార్, వినయ్ కుమార్, ఓరుగంటి శంకర్ లింగం, సోమేశ్వర్, గౌరిశంకర్, మొగిలిపల్లి నాగరాజు, పోషనాథం, బచ్చు శ్రీనివాస్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సీతరాముల కల్యాణ మహెూత్సవంలోపాల్గొని ప్రత్యేక పూజలు...

### మంగాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ / తల్లాడ 6 (అక్షరంన్యూస్)** తల్లాడ మండలం మంగాపురం గ్రామంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహెూత్సవంలో పాల్గొని స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి.సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ పేరు మీద అర్చన అభిషేకాలు నిర్వహించి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషలతో వర్ధిల్లాలని. రైతులకు సమృద్ధిగా పంటలు పండాలని. స్వామివారిని ప్రార్థించి. అనంతరం తీర్థ ప్రసాదాలు పంచిపెట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుజ్జర్లపూడి చింటు మంగాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకుల, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న

### పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ దంపతులు..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 6 (అక్షరంన్యూస్)** శ్రీరామ నవమి సందర్భంగా తిరుమలాయపాలెం మండల పరిధిలోని తిరుమలాయపాలెం కొక్కిరేణి ఎర్రగడ్డ గ్రామంలోని రామాలయంలో ఏర్పాటు చేసినటువంటి సీతారాముల కళ్యాణ మహెూత్సవానికి హాజరైన జిల్లా కాంగ్రెస్ నాయకులు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ దంపతులు అలాగే సీతారాముల కళ్యాణాన్ని విక్షించి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు కర్నాటి శీను సిరిగద్దె ఉపేందర్ తాటికొండ కిరణ్ గుగ్గిల అంబేద్కర్ షేక్ సైపుద్దీన్ వెన్నం సుధాకర్ రెడ్డి మిరియాల విక్రమ్ రెడ్డి భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీతరాముల కల్యాణ మహెూత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు..

### తెలగవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్/ తల్లాడ 6 (అక్షరంన్యూస్)** తల్లాడ మండల పరిధిలోని తెలగవరం గ్రామంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహెూత్సవంలో పాల్గొని స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి.సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ పేరు మీద అర్చన అభిషేకాలు నిర్వహించి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషలతో వర్ధిల్లాలని. రైతులకు సమృద్ధిగా పంటలు పండాలని. స్వామివారిని ప్రార్థించి. అనంతరం తీర్థ ప్రసాదాలు పంచిపెట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలగవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు. మోత్కూరి శ్రీనివాసరావు, నరసింహారావు, కాళోజి నాగు, బుజ్జిబాబు, సత్యం, శ్రీనివాస్, తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్ కార్యకర్తలు నాయకులు,ద గ్రామ ప్రజలు. తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డు గుట్టపై...అంగరంగ వైభవంగా రాములోరి కళ్యాణం

## రెండు వేల మందికి మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం




**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఏప్రిల్06:** రఘునాథపల్లి గ్రామ శివారులో ఉన్న దొడ్డిగుట్ట దేవునిలొద్ది వద్ద రాళ్లల్లో వెలిసిన .. రాములోరి కళ్యాణం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీరామనవమి సందర్భంగా శ్రీఅయోధ్య రామస్వామి దేవాలయంలో 106వ వార్షిక సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన ధర్మకర్తలు పాశం నిరంజన్, దయాకర్, రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పిండిప్రోలు శ్రీనివాసశర్మ వేద మంత్రోచ్చారణల మధ్య వైభవంగా నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి బాలకిషన్ గౌడ్- శిరీష దంపతులు సీతారాముల కళ్యాణానికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు, రఘునాథపల్లికి చెందిన విద్యుత్తు కార్మికుల సంఘం రాష్ట్ర నాయకుడు నీలం ఐలేష్-వనమాల దంపతులు పుస్తెమట్టెలు సమర్పించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో భక్తుల కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో రాములోరి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి సుమారు రెండు వేల మంది తరలి వచ్చారు. దొడ్డిగుట్ట దేవునిలొద్ది పరిసరాలు జైశ్రీరామ్, జైజై శ్రీరామ్ అం టూ భక్తులు చేసిన నినాదాలతో మారుమోగాయి. కళ్యాణ మహోత్సవం అనంతరం సుమారు రెండు వేల మందికి మహా అన్నప్రసాద వితరణ, ఈ ఎస్ ఆర్ ప్లాంట్ మంచినీటి సౌకర్యాన్ని కల్పించారు కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, తాజా మాజీ జడ్పీటీసీ బొల్లం అజయ్మణికంత,



మండల కాంగ్రెస్ అద్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మాజీ సర్పంచ్ మహ్మద్ సఫియాబేగం బాషుమియా, పోకల శివకుమార్, గాదె మహేందర్ రెడ్డి, యాద రాములు, కూరెళ్ల పెద్దఉపేందర్, నీలం యువరాజ్, పేర్ని రవి, హజ్మత్, దీప తదితరులు పాల్గొన్నారు.

# సీతారాముల కళ్యాణానికి విచ్చేసిన మంత్రి పొంగులేటి కి పుష్పగుచ్చం తో స్వాగతం పలికిన...

### తెలంగాణ ఎండోమెంట్స్ కమిషనర్ శైలజానాథ్.



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 6 (అక్షరంన్యూస్)**

భద్రాచలం: ఆదివారం భద్రాచలం లో జరిగిన సీతారాముల కళ్యాణానికి విచ్చేసిన తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రిపొంగులేటి శ్రీనివాసరెడ్డి కి పుష్పగుచ్చం తో స్వాగతం పలికిన తెలంగాణ ఎండోమెంట్స్ కమిషనర్ శైలజానాథ్ . ఈ కార్యక్రమంలో టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా విజయబాబు , కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు , పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య , డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య,మాజీ ఎమ్మెల్సీ బాలసాని పాల్గొన్నారు.

# కాల్వ శ్రీరాంపూర్ లో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, ఏప్రిల్ 6 అక్షరం న్యూస్:** మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహ ఆవరణలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బిజెపి శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా బిజెపి శ్రేణులు మాట్లాడు భారతీయ జనతా పార్టీ 1980 ఏప్రిల్ 6 తేదీన ఆవిర్భవించి నేటితో 45 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు రానున్న రోజులలో బిజెపి తెలంగాణలో అధికారంలోకి వస్తుందని ప్రజలను బిఆర్ఎస్ కాంగ్రెస్ మాయ మాటలతో నమ్మించి మోసం చేశాయని పది సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ తెలంగాణను అప్పుల కుప్పగా చేసిందన్నారు ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీ ల పేరుతో గెద్దెనెక్కి అమలు చేయడంలో అడ్రస్ లేకుండా పోయిందని ఈ రెండు పార్టీలు ఉచిత పథకాల పేరుతో రాష్ట్రాన్ని అప్పుల కుప్పుగా మారుస్తున్నాయి అన్నారు తెలంగాణలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అధిక మొత్తంలో సీట్లను కైవసం చేసుకొని సత్తా చాటుతుందన్నారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి నాయకులు కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గూడెపు జనార్దన్ రెడ్డి, జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ ఉప్పుల కుమార్, పిల్లలమర్రి రాములు, చల్ల చంద్రమౌళి, జంగ రాజయ్య, ముల్కోజు వెంకటేశ్వర్లు, కూస రాజు, భూషణవేన సంపత్, ఎలగందుల సంతోష్, గూట్ల శ్రీహరి, మేకల కుమార్, పంజాల సతీష్, తనుగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# తల్లాడ లో వైభవంగా బీజేపీ ఆవిర్భావం దినోత్సవ వేడుకలు...

### తెలంగాణలో రానున్నది బిజెపి ప్రభుత్వమే...

### రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇవి రమేష్

### ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వర రావు




**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్/ ఏప్రిల్ 6 /తల్లాడ (అక్షరంన్యూస్)**

ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు తల్లాడ మండల అధ్యక్షులు చల్లా నాగులు భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భావం సందర్భంగా తల్లాడ పలు గ్రామాల్లో మండల అధ్యక్షుడు చల్లా నాగులు ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ జరిగాయి... ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇవి రమేష్ ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వర రావు పాల్గొన్నారు తల్లాడ లోని బీజేపీ జండా దిమ్మె దగ్గర జండా ఎగరేసి మల్లారం గ్రామంలో జెండా ఆవిష్కరణ చేసి అదే గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయం నందు పూజలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో తల్లాడ మండల అధ్యక్షుడు నాగులు, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె కృష్ణారావు, రాయల రమేష్, చల్లా రాము బాలాజీ నాయ,క్ చౌడ నాగేశ్వరరావు, సంగీతం సాయిచంద్, అన్నవరపు సత్యనారాయణ, పోతురాజు అభి, కటిక నరసింహారావు, ఉదయగిరి రామారావు, చల్లా నరేష్, పెరిక కిరణ్, పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ ఆవిర్భావ వేడుకలు



**ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 06(అక్షరం న్యూస్)**

భారతీయ జనతా పార్టీ మాజీ మండల అధ్యక్షులు శనిగరం రమేష్ ఆధ్వర్యంలో బిజెపి 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భ ంగా బిజెపి జెండాను ఎగర వేశారు ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ముఖర్జీ వేసిన పునాదులపై నిర్మితమై దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రవచిం చిన ఏకాత్మ మానవతావాదానికి కట్టుబడి పంక్తిలో చివరి వ్యక్తికి తొలి ప్రయోజనం చేకూరాలన్న అంత్యోదయ ఆచరిస్తూ అటల్ జి అద్వానీ తదితర అగ్రనేతల మార్గదర్శనంలో అమిత్ షా , జేపీనాడ్డా నాయకత్వంలో ప్రపంచం లోనే అతిపెద్ద పార్టీగా అవతరించి. నరేంద్ర మోదీ నేతృత్వంలో ప్రపంచంలో భరతమాతను విశ్వ గురువుగా నిలిపే యజ్ఞంలో భాగమైన మనం అందరం కంకణ బద్ధులై పని చేయాలని తెలంగాణ లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు కానుంది అని, బీజేపీ గెలుపు కొరకు కష్టపడి పని చేయాలని పిలుపు ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో నాయకులు శనిగడప రమేష్ రవీందర్ అక్షయ్ సత్యనారాయణతో పాటు పాల్గొన్నారు

# సరికొండ రమణమ్మను పరామర్శించిన ఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్/ తల్లాడ/ప్రిల్ 6 (అక్షరంన్యూస్)**

తల్లాడ పట్టణానికి చెందిన మట్టమ్మ హొటల్ అధినేత సరికొండ రమణమ్మను తెలంగాణ రాష్ట్ర టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా రమణమ్మ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎంపీపీ సరికొండ లక్ష్మీ పద్మావతిని, నాయకులు సరికొండ అప్పలరాజు ను ఆప్యాయంగా పలకరించి కొద్దిసేపు మాట్లాడారు. అనంతరం శ్రీరామనవమి సందర్భంగా తీర్థప్రసాదాలను స్వీకరించారు. స్వర్గీయ సరికొండ వీరంరాజుకు, మువ్వా విజయ బాబుకు స్నేహపూర్వ సంబంధం ఉండటంతి అని తెలిపారు.

# టన్నెల్‌లో కొనసాగుతున్న వెంటిలేషన్ పనులు

**ఎస్ఎల్‌బీసీ టన్నెల్:** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమలపెంట గ్రామంలో గల ఎస్ఎల్‌బీసీ సొరంగంలో జరిగిన ప్రమాదంలో చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు చేపడుతున్న సహాయక చర్యలను వేగవంతం చేశారు. శనివారం ఉదయం మట్టి తవ్వకాలకు అనుగుణంగా వెంటిలేషన్ ప్రక్రియను ముందుకు కొనసాగించారు. సహాయక చర్యలకు ఆటంకంగా ఉన్న అన్ని పరిస్థితులను అధిగమిస్తూ, నిరంతరాయంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన సహాయక బృందాలు పూర్తిస్థాయిలో నిర్విఘ్నంగా సహాయక చర్యలు చేపడుతున్నట్లు ప్రత్యేకాధికారి శివశంకర్ లోతేటి తెలిపారు. శనివారం సహాయక చర్యలపై సహాయక బృందాల ఉన్నతాధికారులతో కలిసి సహాయక చర్యలను పర్యవేక్షించిన ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి సమావేశం నిర్వహించారు.

వేగవంతంగా సహాయక పనులు.. టన్నెల్ లోపల స్టీల్ తొలగింపు పనులు, మట్టి తవ్వకాలు, ఊట నీటిని బయటకు తరలించే ప్రక్రియ, కన్వేయర్ బెల్ట్ ద్వారా మట్టి నీ టన్నెల్ బయటకు చేరవేసే ప్రక్రియ, సమాంతరంగా జరుగుతున్నట్లు శివశంకర్ తెలిపారు. సహాయక బృందాలు పూర్తిస్థాయిలో సమన్వయంతో సహాయక చర్యలు వేగవంతం చేస్తున్నట్లు చెప్పారు. జీఎస్ఐ అధికారులు, నీటి పారుదల శాఖ అధికారులు నిరంతరం టన్నెల్ ప్రమాద ప్రదేశం వద్ద పరిస్థితులను గమనిస్తూ,సహాయక బృందాల ఉన్నతాధికారులకు తగిన సూచనలు, సలహాలు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో, ఆర్మీ అధికారులు వికాస్ సింగ్, విజయ్ కుమార్, జేపీ కంపెనీ సీనియర్ ప్రాజెక్టు ఇంజనీర్ సంజయ్ కుమార్ సింగ్, సింగరేణి మైన్స్ రిస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ఎస్ డి ఆర్ ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, హైడ్రా అధికారి దక్షిణ మధ్య రైల్వే అధికారి రవీంద్రనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో పెట్టిన కొన్ని ఫొటోలు నకిలీ..





**హైదరాబాద్ - (అక్షరం న్యూస్) ప్రతినిధి**

యంత్రాలతో చెట్ల తొలగింపు ప్రక్రియ జరుగుతుండగా నెమళ్లు, ఇతర వన్యప్రాణులు భయంతో పారిపోతున్నట్లుగా సోషల్ మీడియాలో పెట్టిన ఫొటో నకిలీదని తేలిందని, ఆ ఫొటో 99 శాతం ఏఐతో తయారు చేసిందని వెల్లడించారు.సోషల్ మీడియాలో పెట్టిన కొన్ని ఫొటోలు, వీడియోలు తమ విచారణలో నకిలీవిగా తేలినట్లు సైబర్ క్రైం వర్గాలు తెలిపాయి.

1. యంత్రాలతో చెట్ల తొలగింపు ప్రక్రియ జరుగుతుండగా నెమళ్లు, ఇతర వన్యప్రాణులు భయంతో పారిపోతున్నట్లుగా సోషల్ మీడియాలో పెట్టిన ఫొటో నకిలీదని తేలిందని, ఆ ఫొటో 99 శాతం ఏఐతో తయారు చేసిందని వెల్లడించారు.
2. బీఆర్ఎస్ నేత క్రిశాంక్ జింక ఫొటోను పోస్ట్ చేసి, అది కంచ గచ్చిబౌలి భూముల్లో యంత్రాలకు బలైపోయిందంటూ పేర్కొన్నారు. ఆ ఫొటో కూడా నకిలీదని సైబర్ క్రైం అధికారుల విచారణలో తేలింది. అందులో జింక కాళ్లు కట్టేసి ఉన్నాయని, అది ఎక్కడో వేటాడిన జింక అని పేర్కొన్నారు. దానికి, కంచ గచ్చిబౌలి భూములకూ ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. అదే ఫొటోను పొరపాటున పోస్ట్ చేశానని, క్షమించాలంటూ జర్నలిస్ట్ సుమిత్ ఝా 'ఎక్స్'లో చేసిన పోస్ట్‌ను కూడా విడుదల చేశారు.
3. ఓ ఇన్‌స్టాగ్రామ్ యూజర్ 'సేవ్ హెచ్‌సీయూ బయోడైవర్సిటీ' అంటూ వీడియోను పోస్ట్ చేశారు. అది పాత వీడియో అని, జీవవైవిధ్యం గురించి చెప్పేందుకే పోస్ట్ చేసినట్లు ఇన్‌స్టా యూజరే తెలిపారు. అయితే, అందులో ఉన్నది విశాఖపట్నంలోని కంబాలకొండ వన్యప్రాణుల సంరక్షణ కేంద్రం నుంచి బయటకు వచ్చిన జింక అని సైబర్ క్రైం అధికారులు తేల్చారు. దానికి సంబంధించి విశాఖపట్నంలో ఓ ఇంటి ముందు మార్చి 14న మరో ఇన్‌స్టా యూజర్ పెట్టిన ఫొటోలోని అదే జింక ఫొటోను విడుదల చేశారు.




పసిడి ధరలు భారీగా పడిపోయాయి. ఎన్నడూ చూడని విధంగా బంగారం రేట్లు దిగివచ్చాయి. దీంతో బంగారం ప్రియులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చాన్నాళ్ల తరువాత బంగారం ధరలు భారీగా పడిపోయాయి. ఇటీవల అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సుంకాల నేపథ్యంలో ఆర్థిక అనిశ్చితి నెలకొనగా.. గోల్డ్ రేట్లు విపరీతంగా పెరిగి ఆల్‌టైమ్ గరిష్ట స్థాయికి చేరాయి. అయితే ప్రస్తుతం బంగారం ధరలు గరిష్టస్థాయి నుంచి కుప్పకూలాయి. ఇటర్నేషనల్ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధర ఔన్స్‌పై కిందటిరోజు ఉదయం ఏకంగా 3001 డాలర్ల లెవల్స్‌లో ఉండగా.. ఇప్పుడు అది 3038 డాలర్లకు పడిపోయింది. ఇంట్రాడేలో 3020 డాలర్ల దిగువకు కూడా చేరింది. మరోవైపు వెండి ధర ఇంకా భారీగా కుప్పకూలిపోయింది. 33 డాలర్ల స్థాయి నుంచి 29.62 డాలర్లకు చేరింది.

దేశీయంగా కూడా ఇటీవలి కాలంలో ఎన్నడూ చూడని విధంగా బంగారం రేట్లు దిగొచ్చాయి. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర ఒక్కరోజులోనే రూ.1600లకు పతనమైంది. దీంతో ఇప్పుడు తులం బంగారం రేటు 84వేలకు పడిపోయింది. మరోవైపు 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.1740కు తగ్గడంతో ప్రస్తుతం పది గ్రాములకు రూ.91640కు చేరింది. దేశ రాజధాని ఢిల్లీలో కూడా బంగారం ధరలు భారీగానే దిగొచ్చాయి. 22 క్యారెట్ల బంగారం ధర రూ.1600 తగ్గి తులం రూ.84150 వద్ద ఉంది. అలాగే 24 క్యారెట్ల పుత్తడి రేటు రూ.1740 పతనంతో పది గ్రాముల బంగారం ధర రూ. 91790 వద్ద ఉంది.

# డెడ్ లైన్ సమీపిస్తున్న వేళ ట్రంప్ ఆరాటం

ప్రపంచ దేశాలపై ట్రంప్ కొత్తగా తెచ్చిన టారిఫ్స్ అమెరికా కాలమానం ప్రకారం ఏప్రిల్ 5వ తేదీ అర్ధరాత్రి 12.01 గంటల నుంచి 10 శాతం బేస్‌లైన్ టారిఫ్ అమల్లోకి వస్తుంది.దఅమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాలపై విధించిన కొత్త టారిఫ్స్ అమలుకు గడువు(ఏప్రిల్ 5) సమీపిస్తున్న తరుణంలో పరిణామాలు చకచకా కదులుతున్నాయి. ట్రంప్ తెచ్చిన కొత్త సుంకాల నిర్ణయం ఆదేశానికే ముప్పుగా పరిణమించింది. దీంతో మొత్తం యూఎస్ మార్కెట్లన్నీ కుప్పకూలిపోతున్నాయి.కొవిడ్ తర్వాత ఎన్నడూ లేనంత ఫాల్ ను ఎదుర్కొంటున్నాయి. మరో పక్క ట్రంప్ తీసుకున్న నిర్ణయానికి స్వదేశంలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. డొనాల్డ్ ట్రంప్ యొక్క భారీ సుంకాలకు మార్కెట్లు, విదేశీ ప్రభుత్వాలు, %ఖూ% కంపెనీలు, ఫెడరల్ రిజర్వ్ చీఫ్, ఇంకా కీలక అమెరికా చట్టసభ సభ్యుల నుండి కూడా వ్యతిరేకత ఎదురవుతోంది. దీంతో ట్రంప్ సర్కారు కూడా త్వరత్వరగా పావులు కదుపుతోంది. ఇప్పటికే ప్రారంభించిన చర్చల్ని ముగింపు దశకు తెస్తోంది. ఇందులో భాగంగా భారతదేశం, ఇజ్రాయెల్, వియత్నాంతో వాణిజ్య చర్చల్లో రాజీకి వస్తే బెటర్ అని అమెరికా ఆలోచిస్తోన్నట్టు తెలుస్తోంది. మరోవైపు,వియాత్నాం కూడా పాజిటివ్ దృక్పదంతో ముందుకు సాగుతోంది. రెండు వైపులా పరస్పర ఒప్పందం కుదుర్చుకోగలిగితే.. సుంకాలను సున్నాకి తగ్గించాలని వియత్నాం చూస్తోంది. ఈ మేరకు ఆదేశ కమ్యూనిస్ట్ పార్టీ ప్రధాన కార్యదర్శి టో లామ్ ప్రతిపాదించారని ట్రంప్ సోషల్ మీడియా పోస్ట్‌లో తెలిపారు. ట్రంప్ సీనియర్ సలహాదారుడిని ఉటంకిస్తూ అక్కడి ఒక వార్తా సంస్థ తన నివేదికలో వెల్లడించిన దాని ప్రకారం వియత్నాం, భారతదేశం, ఇజ్రాయెల్ వంటి దేశాలు వాణిజ్య చర్చలను వేగవంతం చేయాలని చూస్తున్నాయని, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యక్తిగతంగా సుంకాల గడువు ముగిసేలోపు వ్యక్తిగత ఒప్పందాలను ఖరారు చేసే ప్రయత్నాలలో పాల్గొంటున్నారని పేర్కొంది. ఈ చర్చలు విజయవంతమైతే, ప్రతిపాదిత సుంకాలను విధించకుండా ఉండటానికి ట్రంప్‌కు సాధ్యమైన మార్గాన్ని అందించవచ్చని నివేదిక జోడించింది.

# బిజినెస్



## పుంజుకున్న బీఎస్ఎన్ఎల్, కొత్తగా 55 లక్షల మంది కస్టమర్లు..మొత్తం ఎంతంటే..

దేశంలో ప్రభుత్వ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ (%దీూచీూ%) గత కొన్ని నెలలుగా వార్తల్లో నిలుస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా మళ్లీ వార్తల్లోకి వచ్చింది. అయితే ఈసారి గుడ్ న్యూస్ అని చెప్పవచ్చు. ఎందుకంటే బీఎస్ఎన్ఎల్ గత ఆరు నెలలలో 55 లక్షల (5.5 మిలియన్ల) కొత్త కస్టమర్లను పొందినట్లు కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ఇటీవల పార్లమెంటులో ప్రకటించారు. 2024 ఆగస్టు నుంచి 2025 ఫిబ్రవరి వరకు ఈ సంస్థ కొత్త కస్టమర్లను పొందింది. జూన్ 2023 నుంచి ఫిబ్రవరి 2025 వరకు, బీఎస్ఎన్ఎల్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య 85.5 మిలియన్ల నుంచి 91 మిలియన్లకు పెరిగింది. ఇది నిస్సందేహంగా బీఎస్ఎన్ఎల్ ప్రతిష్టను పెంచుతుందని చెప్పవచ్చు.కమర్షియల్ అండ్ సర్వీస్ రంగంలో.. ప్రైవేటు కంపెనీల గట్టి పోటి ఇస్తున్న సమయంలో కూడా బీఎస్ఎన్ఎల్ కస్టమర్ల సంఖ్యను పెంచుకోవడం విశేషమనే చెప్పాలి. అయితే ప్రైవేట్ సంస్థలు తమ రీఛార్జ్ ధరలను పెంచిన క్రమంలో అనేక మందికి బీఎస్ఎన్ఎల్ ప్రత్యమ్నాయ మార్గంగా నిలుస్తోంది. పొలిటికల్, కమర్షియల్ అండ్ సర్వీస్ రంగాలలో దాని ప్రతిష్టను పెంచడం కోసం బీఎస్ఎన్ఎల్ "కస్టమర్ సర్వీస్ మాసం"ను ప్రారంభించింది. ఇది ఏప్రిల్ నెలలో అమలు చేయనున్నారు. ఈ నెలలో, బీఎస్ఎన్ఎల్ తన వినియోగదారుల అభిప్రాయాలను సేకరించడం ద్వారా సేవా నాణ్యతను మెరుగుపరచుకోనుంది.

ఈ క్రమంలో బీఎస్ఎన్ఎల్ తన నెట్‌వర్క్ సామర్థ్యాలను పెంచుకునేందుకు ప్రయత్నిస్తోంది. జూన్ 2025 నాటికి 104,000 కొత్త 4%+% టవర్లను ఏర్పాటు చేయాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే, దాదాపు 80,000 టవర్లు నిర్మించబడ్డాయి. ఈ టవర్లు ప్రత్యేకంగా స్వదేశీ సాంకేతికతతో నిర్మించబడ్డాయి. వాటిని 5%+% నెట్‌వర్క్‌కు సులభంగా అప్‌గ్రేడ్ అయ్యేలా రూపొందించబడ్డాయి. కొత్త కస్టమర్ల సంఖ్య పెరగడంతో సంస్థ మరింత ఉత్సాహంతో ముందుకు సాగుతోంది. ఇది ప్రభుత్వ యాజమాన్యంలోని ఒక సంస్థగా, ప్రైవేట్ టెలికాం కంపెనీలతో పోటీ పడి, బీఎస్ఎన్ఎల్ తన స్థానాన్ని పునరుద్ధరించుకుంది.

బీఎస్ఎన్ఎల్ 4 రోలౌట్‌ను పూర్తిచేసిన తర్వాత, 5%+% నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టడం కూడా మొదలు పెట్టింది. 5%+% నెట్‌వర్క్‌ను అనేక నగరాల్లో పరీక్షించి, పూర్తిగా అమలు చేయడానికి సిద్ధమవుతుంది. ప్రస్తుతం %దీూచీూ% పూణే, కోయంబత్తూర్, కాన్పూర్, విజయవాడ, కొల్లం వంటి ప్రధాన నగరాల్లో 5%+% టెక్నాలజీ పరీక్షలు నిర్వహిస్తోంది. ఈ పరీక్షల విజయవంతమైతే త్వరలోనే దేశవ్యాప్తంగా 5%+% సేవలు అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం, దేశంలో మొబైల్ సేవలు అందించే ప్రధాన కంపెనీలలో ఎయిర్‌టెల్, వోడాఫోన్ ఐడియా, జియో, బీఎస్ఎన్ఎల్ ఉన్నాయి. ప్రస్తుతం వీటి మధ్యనే పోటీ కొనసాగుతోంది.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## ఇంట్లోనే ఉల్లిపాయతో ఈ నిల్వ పొడి తయారుచేస్తే

### - ఎప్పుడైనా, ఏ కూరలోనైనా వాడుకోవచ్చు..



ఏ వంటకం చేసినా అందులో ఉల్లిపాయ తప్పకుండా ఉండాల్సిందే. కనీసం ఒక్కటైనా వేయకముందే వంట పూర్తవదు. కూరల రుచిని రెట్టింపు చేసే ఉల్లిపాయ ధర మార్కెట్లో ఎప్పుడూ ఒకేలా ఉండదనే సంగతి తెలిసిందే. కోసేటప్పుడు ఒక్కటే కాదు.. ధరకు రెక్కలొచ్చి ఆకాశాన్ని తాకినప్పుడు కన్నీళ్లు తెప్పిస్తుంది. ప్రతి ఏడాదిలో కొన్ని సీజన్లలో అత్యధిత ధర పలికితే.. మరి కొన్ని నెలల్లో స్వల్ప ధరకే లభ్యమవుతుంది. అందుకే ధర తక్కువగా ఉన్నప్పుడు ఈ పొడి తయారుచేసుకుంటే అధిక ధరలు ఉన్నప్పుడు అవసరానికి పనికొస్తుంది. అదే విధంగా హడావుడిగా వంట కోసం అప్పటికప్పుడు ఉల్లిపాయ కోసే బాధా తప్పుతుంది. మరి, రుచి ఎలా ఉంటుందో అని కంగారుపడుతున్నారేమో. ఆ భయమే అక్కర్లేదు. కూరలు, పప్పులు, పులుసులు ఎందులో వేసుకున్నా తాజా ఉల్లిపాయ వేసినట్టే సేమ్ టేస్ట్ వస్తుంది. ఇంట్లోనే ఉల్లిపాయ నిల్వపొడిని తయారుచేసుకునే విధానం తెలుసుకుందామా.

ఉల్లిపాయ నిల్వపొడి తయారీ విధానం :ఉల్లిపాయ నిల్వ పొడి తయారుచేసుకోవడానికి ముందుగా తాజాగా ఉన్న కొన్ని ఉల్లిపాయల్ని తీసుకోండి. ఎరుపు, తెలుపు లేదా ఏ రకమైనా ఎంచుకోవచ్చు.ఇప్పుడు ఉల్లిపాయలు సగానికి కట్ చేసి పైన ఉన్న తొక్క శుభ్రంగా తీయండి. తర్వాత వీటిని సన్నగా తరిగాక ఎండలో బాగా ఎండబెట్టాలి. తర్వాత పొడి చేసుకోవచ్చు.ఒకవేళ మీకు ఎండలేకపోతే ఒక కడాయి తీసుకుని మీడియం మంటపైన ఉల్లిపాయలను తడిపోయేవరకూ వేయించండి. మాడిపోకుండా చూసుకోవడం చాలా ముఖ్యం. ఒక వేళ మాడిన ముక్కలు కనిపిస్తే వాటిని పక్కకు తీసేశాకే మిక్సీలో గ్రైండ్ చేసుకోండి. లేకపోతే రుచి అంత బాగుండదు. వేయించిన ఉల్లిముక్కలను వేడి చల్లారాక మిక్సీలో వేసి మెత్తగా పొడి చేసుకోండి. ఈ మిశ్రమాన్ని ఒక గాజు సీసాలో నిల్వచేసుకోండి.ఓవెన్ ద్వారా కూడా డీ హైడ్రేట్ చేసుకోవచ్చు. ఒక ట్రేలో వీటిని సింగిల్ లేయర్‌గా తీసుకుని వద్ద డ్రై చేయండి. ఇందుకు 8 లేదా 12 గంటల సమయం పడుతుంది.ఖాళీగా ఉన్న సమయాల్లో ఈ ఉల్లిపాయ పొడిని తయారుచేసుకుంటే శ్రమ పడకుండా అప్పటికప్పుడు ఏ కూరలో అయినా వాడుకోవచ్చు. ఈ పొడి సుమారు నెలపైనే నిల్వ ఉంటుంది. బిజీగా ఉన్నప్పుడు సులభంగా వంట చేసుకునేందుకు ఈ ఆనియన్ పౌడర్ ఎంతగానో పనికొస్తుంది. మరి ఆలస్యమెందుకు. ఈజీగా ఇంట్లోనే ప్రిపేర్ చేసుకోగలిగే ఆనియన్ పౌడర్ వెంటనే తయారుచేసుకోండి.




మండే ఎండలతో పాటే రుచికరమైన మామిడికాయలను వెంటబెట్టుకొస్తుంది వేసవి కాలం. చైత్రమాసం తొలినాళ్లలో వచ్చే శ్రీ రామనవమి పర్వదినాన మామిడికాయలతో పులిహోర చేసుకోవడం హిందూ సంప్రదాయం. ఈ రుచికరమైన వంటకంతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. మరి, కమ్మటి మామిడికాయ పులిహోర ఎలా చేసుకోవాలో తెలుసా..

శ్రీ రామనవమి పండుగ వసంత ఋతువులో చైత్ర శుద్ధ నవమి రోజున వస్తుంది. సరిగ్గా మామిడికాయలు ఇదే సీజన్‌లో వస్తాయి. పచ్చి మామిడికాయలు అందుబాటులో ఉండటం వల్ల వీటిని ఉపయోగించి ఈ రోజున రుచికరమైన పులిహోర తయారు చేస్తారు. ఈ వంటకాన్ని శ్రీరామునికి నైవేద్యంగా సమర్పించి ఆ తర్వాత కుటుంబ సభ్యులతో పంచుకోవడం ఆనవాయితీ. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో మామిడికాయ పులిహోర చేయడం ఒక సంప్రదాయంగా మారింది. కమ్మటి ఘుమఘుమలాడే రుచికరమైన పులిహోర తయారీ విధానం ఏంటో తెలుసుకోండి.

కావలసిన పదార్థాలు :

అన్నం - 2 కప్పులు (ఉడికించి చల్లార్చినది)
పచ్చి మామిడికాయ - 1 (తురిమినది, సుమారు 1 కప్పు)
నూనె - 3 టేబుల్ స్పూన్లు
వేరుశనగ గింజలు - 2 టేబుల్ స్పూన్లు
శనగపప్పు - 1 టేబుల్ స్పూన్లు
మినపప్పు - 1 టేబుల్ స్పూన్
ఆవాలు - 1 టీస్పూన్
ఎండుమిర్చి - 2-3 (చిన్న ముక్కలుగా విరిచినవి)
పచ్చిమిర్చి - 2 (తరిగినవి)
కరివేపాకు - 10-12 ఆకులు
ఇంగువ - చిటికెడు
పసుపు - 1/2 టీస్పూన్
ఉప్పు - రుచికి సరిపడా
కొత్తిమీర - అలంకరణకు

తయారీ విధానం: ముందు అన్నాన్ని కొంచెం పొడిగా వండుకుని ఒక గిన్నెలోకి తీసి చల్లారనివ్వండి. తర్వాత ఒక కడాయిలో నూనె వేడి చేసి ఆవాలు వేయండి. ఆవాలు చిటపటలాడిన తర్వాత శనగపప్పు, మినపప్పు, వేరుశనగ గింజలు వేసి బంగారు రంగు వచ్చేవరకు వేయించండి. తర్వాత ఎండుమిర్చి, పచ్చిమిర్చి, కరివేపాకు, ఇంగువ వేసి కొన్ని క్షణాలు వేగనిచ్చి.. తురిమిన పచ్చి మామిడికాయ, పసుపు, ఉప్పు వేసి 2-3 నిమిషాలు మగ్గనివ్వండి. మామిడి తురుము మెత్తగా అయ్యే వరకు ఉడికించాలి. ఈ మిశ్రమాన్ని చల్లార్చిన అన్నంలో వేసి జాగ్రత్తగా కలపండి. చివరగా అన్నంపై కొత్తిమీర అలకరించి వేడిగా సర్వ్ చేయండి.మామిడికాయ పులిహోర ఆరోగ్య ప్రయోజనాలు :శ్రీరామనవమి సందర్భంగా ఇళ్లల్లో వండుకునే మామిడికాయ పులిహోర కేవలం రుచికరమైన వంటకమే కాదు. ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పచ్చి మామిడికాయలో విటమిన్ సి, విటమిన్ ఎ, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరానికి అనేక విధాలుగా ఉపయోగపడతాయి. పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం పచ్చి మామిడిలోని విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇది వసంత కాలంలో వచ్చే ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ కల్పిస్తుంది. ఐరన్ శోషణను మెరుగుపరుస్తుంది. చర్మ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఇంకా మామిడిలో ఉండే ఫైబర్ జీర్ణక్రియను సులభతరం చేసి మలబద్ధకం నివారణకు సహాయపడుతుంది. ఇందులోని అమైలేస్ ఎంజైమ్‌లు కార్బోహైడ్రేట్లను విచ్ఛిన్నం చేసి జీర్ణ శక్తిని పెంచుతాయి. పచ్చి మామిడిలోని యాంటీఆక్సిడెంట్ గుణాలు వృద్ధాప్య లక్షణాలను తగ్గిస్తుంది. ఈ వంటకంలో వాడే వేరుశనగ గింజలు, పప్పులు ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులను అందిస్తాయి. పసుపులో యాంటీ-ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయని తెలిసిందే. అందుకే ఈ శ్రీరామనవమి నాడు మామిడికాయ పులిహోరతో సంప్రదాయాన్ని ఆస్వాదిస్తూనే ఆరోగ్యాన్ని కాపాడుకోండి.

# డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసిన వీరాపురం రామలక్ష్మణ్ రావు, పూరేటి నరేష్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 6 (అక్షరంన్యూస్)

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణానికి విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని ఐటీసీ గెస్ట్ హౌస్ నందు మర్యాదపూర్వకంగా కలిసిన సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి ఖమ్మం పార్లమెంట్ సోషల్ మీడియా ఇంచార్జ్ వీరాపురం రామలక్ష్మణ్ రావు కొత్తగూడెం నియోజకవర్గ సేవాదళ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూరేటి నరేష్

## బిజెపి 45వ అవిర్భావ దినోత్సవ వేడుకలు



చొప్పదండి /కరీంనగర్, ఏప్రిల్ 06 (అక్షరం న్యూస్)

భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బిజెపి చొప్పదండి పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ చౌరస్తాలో జెండా ఆవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ మాట్లాడుతూఅంత్యోదయ సిద్ధాంతంతో ఏర్పడిన భారతీయ జనతా పార్టీ ఈరోజు ప్రపంచంలో అత్యధిక సభ్యత్వాలు కలిగి అతిపెద్ద పార్టీగా అవతరించిందని, అటల్ జీ, అద్వానీజీ లాంటి ఎందరో నాయకుల త్యాగ ఫలితమే ఈరోజు దేశంలో 25 రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉండి ప్రపంచంలోనే భారతదేశాన్ని విశ్వ గురువు మార్చే ప్రక్రియలో శ్రీ నరేంద్ర మోడీ గారి ఆలోచన విధానంతో కార్యకర్తలందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు చిల్ల శ్రావణ్, నాయకులు బత్తిని ప్రశాంత్, మంచికట్ల మల్లేష్, గుండేటి శివశంకర్, తాడూరి రామకృష్ణ, శివకృష్ణ, జిట్ట కుమార్, చల్ల అనూష్, అనుకారి సాయికృష్ణ, వడ్లూరి సుధాకర్, గుర్రం సమర్, సిరిపురం గంగారాం,కోటగిరి ప్రశాంత్, గంగు సంపత్, పుదరి మధు, తాటిపెల్లి సంతోష్, అఖిల్, బొడిగే ఆదిత్య, వేణు, రాజు తదితరులు ఉన్నారు.

## కమనీయం కడురమణియం రాములోరి కళ్యాణ్ వైభోగం



చొప్పదండి/ కరీంనగర్,ఏప్రిల్ 06 (అక్షరం న్యూస్)

కమనీయం కడురమణియం సితరాముల కళ్యాణ వైభోగం అన్న చందం గా వేదమంత్రాల మద్యా అభిజిత్ లగ్నంలో చొప్పదండి సితరామచంద్ర స్వామి కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది.ఆదివారం చొప్పదండి పట్టణంలోని వేల ఏళ్ల సంవత్సరాల చారిత్రాత్మక చరిత్ర కల్గిన రామాలయంలో జరిగిన రాములోరి కళ్యాణోత్సవం లో వేలాదిమంది భక్తులు పాల్గోన్నారు.ఆలయ అనువంశిక అర్చకుల పర్యవేక్షణలో యంగ్ బాయ్స్ యూత్ క్లబ్ నిర్వహణ లో ఏర్పాట్లు బ్రహ్మాండంగా చేశారు.దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదానం లో వేలాదిమంది పాల్గోన్నారు.ఆలయ పునర్నిర్మాణం కోసం బాల ఆలయం నిర్మాణంకు త్వరలో నే పనులు ప్రారంభిస్తామని నిర్వాహకులు తేలిపారు.నిర్మాణం కోసం ధన కనక వస్తు రూపంలో సహకరించే దాతలు ఆలయ అబివృద్ధి నిర్వహణ కమిటీ ని సంప్రందించాలన్నారు.యజ్ఞిణికులు సింహాచలం మురళిమేహనచార్యుల వేదమంత్రాల మద్య జరిగిన కళ్యాణోత్సవం లో మాజి ఎమ్మేల్యే సుంకేరవిశంకర్,మాజి మున్సిపల్ చేర్మన్ గుర్రం నీరజరేడ్డి,ఆలయ అనువంశిక అర్చకులు సింహాచలం జగన్ మోహన్ స్వామి,సింహాచలం హరికృష్ణ స్వామి, సింహాచలం ప్రభాకరచార్యులు, సింహాచలం విశ్వమేహన్ స్వామి,యంగ్ బాయ్స్ యూత్ క్లబ్ అధ్యక్షుడు ఏలిగేటి సంజివ్, జిట్టకూమార్ మాత యూత్ క్లబ్ సభ్యులు హిందు సంస్థలు పలువురు పాల్గొన్నారు.

## బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూన్ )ఏప్రిల్ 06: భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బీజేపీ నాయకులు వం%శీ%డలంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు పుప్పాల వేణుకుమార్ బీజేపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి మంద వెంకటేషం యాదవ్, సీనియర్ నాయకులు కావటి ముత్యాలు, కల్పగూరి ప్రభాకర్, వాసుదేవ రెడ్డి, తిరుమల్ ప్రసాద్, ఉడుత రంజిత్, మండల నాయకులు చెవ్వ రాజు, బోల్ల అఖిల్, అశోక్, నాగరాజు, రాజ్ కుమార్, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం లబ్ధిదారుడి ఇంట్లో రాష్ట్ర ముఖ్యమంత్రి , మంత్రులు సహపంక్తి భోజనం...

భద్రాద్రి కొత్తగూడెం/ బూర్గంపాడు/ ఏప్రిల్ 6 /అక్షరం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల పరిధిలోని తాళ్ల గొమ్మూరు లో సన్న బియ్యం లబ్ధిదారుడైన సామాన్యుడు ఇంటి వద్ద భోజనం చేశారు. ఆదివారం భద్రాచలంలో జరుగుతున్న శ్రీరామనవమి వేడుకలకు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలతో కుటుంబ సమేతంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరయ్యారు. తొలత ఆయన శ్రీ సీతారాముల కళ్యాణం వేడుకలో పాల్గొని శ్రీ స్వామివారికి పట్టు వస్త్రాలను, ముత్యాల తలంబ్రాలను అందజేశారు. రాములోరి కళ్యాణం తిలకించి అనంతరం తాళ్ల గొమ్మూరు ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం లబ్ధిదారుడైన బూరం శ్రీనివాసరావు ఇంటికి చేరుకుని వారితో మాట్లాడారు. అనంతరం సన్న బియ్యంతో వండిన భోజనాన్ని ముఖ్యమంత్రి రుచి చూశారు. ఆయనతో పాటు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు బలరాం నాయక్, పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు లు సన్న బియ్యం లబ్ధిదారుడి ఇంటి వద్ద ఏర్పాటు చేసిన వంటకాలను ఆరగించారు.



# నేత్రపర్వం సీతారాముల కళ్యాణం..





- భద్రాద్రి కి పోటెత్తిన భక్తజనం
- మిధుల పురిలో సీతారాముల కల్యాణ వేడుక
- వేడుకకు సతీ సమేతంగా హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం, పలువురు మంత్రులు
- నేడు శ్రీరామ పట్టాభిషేకం
- హాజరుకానున్న రాష్ట్ర గవర్నర్

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 6/ అక్షరం న్యూస్ : దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం పుణ్యక్షేత్రంలో మిధుల ప్రాంగణంలో ఆదివారం జరిగిన శ్రీ సీతారాముల వారి తిరు కళ్యాణ మహోత్సవ వేడుక ఆధ్యాంతం భక్తులను కనువిందు చేసింది. తరతరాలుగా ప్రతి ఏటా శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలను సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్న విషయం విధితమే. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవంలో భాగంగా తొలుత ఉదయం 9 గంటలకు రామాలయంలోని గర్భగుడిలో ధ్రువమూర్తులకు ఏకాంతంగా అర్చక స్వాములు కళ్యాణం జరిపారు. తదుపరి భాజా భజంత్రీల సవ్వడి, సన్నాయి మేళాల సందడి, భక్తుల జయ జయ ద్వానాల నడుమ శ్రీ సీతారామచంద్రస్వామి వారిని పల్లకిపై ఊరేగింపుగా మిధుల మండపం వద్దకు తీసుకువచ్చారు. సీతమ్మవారిని, రాములవారిని ఎదురెదురుగా కూర్చోబెట్టి అర్చక స్వాములు కళ్యాణ తంతును ప్రారంభించారు. తిరు కళ్యాణము కు సంకల్పం చేసి విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం గావించారు. దర్భ తాడును సీతమ్మ వారి నడుముకు బిగించారు. రాములోరి కుడి చేతికి, సీతమ్మ వారి ఎడమ చేతికి రక్ష సూత్రాలు తొడిగారు. సువర్ణ యజ్ఞోపవీతాన్ని ధరింప చేశారు.ప్రవరణ, మోక్ష బంధన, యజ్ఞోపవేతం, వరపూజ, మధుపర్కం సూత్రం తదితర కార్యక్రమాలను అర్చక స్వాములు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ భక్త రామదాసు వారు చేపించిన పచ్చల పతకం రాములోరికి, చింతాకు పతకం సీతమ్మవారికి, శ్రీరామ మాడ లక్ష్మణ స్వామి వారికి అలంకరింప చేశారు. కచ్చితంగా 12 గంటలకు పుణ్య ముహూర్తం అభిజిత్ లగ్నం సమీపించగానే వధూవరుల శిరస్సుపై జీలకర్ర బెల్లం ఉంచారు. జనక మహారాజు, దశరథ మహారాజు తరపున చేయించిన రెండు మంగళసూత్రాలతో పాటు, శ్రీ భక్త రామదాసు వారు సీతమ్మవారికి చేయించిన మరొక సూత్రం కలిపి మూడు సూత్రాలతో మాంగల్య ధారణ కార్యక్రమాన్ని అర్చక స్వాములు సాంప్రదాయ బద్ధంగా జరిపారు. తదుపరి వైష్ణవ సాంప్రదాయం ప్రకారం బంతులాట, తలంబ్రాలు తదితర



కార్యక్రమాలు జరిపారు. అష్టోత్తర హారతితో కళ్యాణ తంతును అర్చక స్వాములు ముగించారు. కళ్యాణం ఆధ్యాంతం అర్చక స్వాములు వేదమంత్రాలు గావించారు. కళ్యాణ విశిష్టతను ఈ సందర్భంగా వివరించారు. భక్తులు కళ్యాణాన్ని తిలకిస్తూ తన్మయానికి లోనయ్యారు. శ్రీరామ జయరామ అంటూ జయ జయ ధ్వనాలు చేశారు.

### ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు అందజేసిన తెలంగాణ ముఖ్యమంత్రి 'రేవంత్ రెడ్డి' దంపతులు

భద్రాచలంలో సాంప్రదాయబద్ధంగా ప్రతి ఏటా జరిగే శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవానికి ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు అందించడం తరతరాలుగా ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది ఆ సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దంపతులు శ్రీ సీతారాముల వారి తిరు కళ్యాణ మహోత్సవ వేడుకకు హాజరయ్యారు. తొలుత రామాలయం సందర్శించి అక్కడ ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం మిదులా ప్రాంగణంలో నిర్వహించిన శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవ వేడుకలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి సమర్పించారు.శ్రీ స్వామివారి కల్యాణంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ పౌర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణ, కూనమనేని సాంబశివరావు, కోరం కనకయ్య,రాందాస్ నాయక్, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య తదితరులు పాల్గొన్నారు

### భద్రాద్రికి పోటెత్తిన భక్తులు :

భద్రాచలంలో జరిగిన శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవ వేడుకకు దేశ నలుమూల నుంచి లక్షలాది సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా సమీప ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్గఢ్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున భద్రాచలం తరలివచ్చారు. భక్తుల రాక కనుగుణంగా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేసింది. జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు భక్తులకు వివిధ సౌకర్యాలు కల్పించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి రమాదేవి ఆధ్వర్యంలో ఉద్యోగులు, అర్చక స్వాములు వేద పండితుల సహకారంతో వైదిక క్రతువును విజయవంతంగా జరిపారు. మిధులా ప్రాంగణంలో జరిగిన కళ్యాణ వేడుకకు భక్తులు భారీగా హాజరయ్యారు. భద్రాద్రి రామున్ని బారులు తీరి మరి భక్తులు దర్శించుకున్నారు. స్థానికులు భక్తులకు అన్నదానం, పానకం, ఇతర ఆహార పదార్థాలు అందజేస్తూ తమ భక్తి భావాన్ని చాటుకున్నారు

### శ్రీరామ పట్టాభిషేకంకు ఏర్పాట్లు :

శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం మిధిలా ప్రాంగణంలో శ్రీరామ పట్టాభిషేకం వేడుక జరగనుంది. ఈ వేడుకకు రాష్ట్ర గవర్నర్ ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారు. ఈ క్రమంలో అధికారులు హై అలర్ట్ అయ్యారు. శ్రీరామ పట్టాభిషేకం వేడుకకు కూడా భక్తులు వేలాది సంఖ్యలో హాజరుకానున్నారు. శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈ వేడుకకు సంబంధించి వైదిక పరమైన ఏర్పాట్లను చేసింది.

## సాయి మందిరంలో యాత్రికులకు పలు సేవలు అందించిన ఆలయ కమిటీ సభ్యులు

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 6/ అక్షరం న్యూస్ :

జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరములో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం బాబాకు అభిషేకం జరిపి స్వర్ణ ఆభరణాలు ధరింపజేసి హారతి పాడారు. శ్రీరామనవమి కి విచ్చేసిన యాత్రికులకు భక్తులు అందజేసిన విరాళాలతో ఆలయ ఉపాధ్యక్షులు మాగంటి



శ్రీనివాస వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి అబ్బినేని శ్రీనివాసరావు ఉదయం పానకం మజ్జిగ ప్రసాదం పంపిణీ చేశారు.మధ్యాహ్నం అన్నప్రసాద కార్యక్రమం ప్రారంభించారు.

డాక్టర్ ఎస్ ఎల్ కాంతారావు దంపతులు బాబా ఆలయంలో పూల అలంకరణ చేయించారు.పలువురు భక్తులు విరాళాలు అందించగా విచ్చేసిన యాత్రికులకు పలు సేవలు అందేలా ఆలయ కమిటీ ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమంలో మిగతా సభ్యులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి సిపిఎం నాయకుల అరెస్టులను ఖండించండి

- సిపిఎం అంటే పాలకులకు భయమెందుకు.
- భద్రాచలం పట్టణసమస్యలు పరిష్కరించమనటం నేరమా.
- అరెస్టులతో ప్రజా ఉద్యమాలు అనచలేరు
- పట్టణ సమస్యలు పరిష్కారం అయ్యేవరకు మా పోరాటం ఆగదు
- సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 6/ అక్షరం న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ఉద్యమాలపై ధమనకా ండ సాగిస్తోందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి శ్రీరామనవమికి భద్రాచలం పర్యటనను దృష్టిలో ఉంచుకొని పోలీసులు భద్రాచలం పట్టణంలో సిపిఎం నాయకులను ముందస్తు అరెస్టులు చేయటం అప్రజాస్వామిక చర్యగా సిపిఎం ఆరోపించింది. అర్ధరాత్రి సిపిఎం నాయకులను అరెస్టు చేయడాన్ని పార్టీ పట్టణ కమిటీ తీవ్రంగా ఖండించింది.ఇలా ప్రశ్నించే గొంతులను ఎంతకాలం అనిచివేస్తారని, ప్రజా ఉద్యమాలను అణిచివేయటం కాంగ్రెస్ ప్రభుత్వం తరం కాదని, అర్ధరాత్రి పోలీసులు సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు, డి సీతాలక్ష్మి, సీనియర్ నాయకురాలు నాదెళ్ల లీలావతి,బూర్గంపాడు మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లను అరెస్టు చేసి ఎక్కడో కిన్నెరసాని పోలీస్ స్టేషన్ కు తరలించడం హేయమైన అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎంబీ నర్సారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బండారు శరత్ బాబు లు ఒక ప్రకటనలో ఖండించారు. భద్రాచలం పట్టణ సమస్యలు పరిష్కారం చమని కోరడం నేరమా అని అన్నారు. సిపిఎం అంటే పాలకులకు భయం ఎందుకని ప్రశ్నించారు. రాష్ట్ర విభజనలో నష్టపోయిన భద్రాచలం ప్రాంతాన్ని అన్ని విధాల ఆదుకోవాలని సిపిఎం పార్టీ గత అనేక సంవత్సరాలుగా పోరాడుతూనే ఉన్నదని, గత పాలకులు భద్రాచలం పట్ల తీవ్ర నిర్లక్ష్యానికి గురి చేశారని నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడవడం సరైనది కాదని అన్నారు. భద్రాచలం పట్టణానికి ఆనుకొని ఉన్న ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణలో కలపాలని మేనిఫెస్టో లో పెట్టిన కాంగ్రెస్ చేస్తున్న ప్రయత్నమేంటో చెప్పాలని ప్రశ్నించారు. పోలవరం బ్యాక్ వాటర్ తో తెలంగాణ రాష్ట్రంలో భద్రాచలంతో పాటు పలు గ్రామాలు ముంపుకు గురవుతున్న నేపథ్యంలో కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లాలని కోరారు. గోదావరికి ఇరువైపులా కరకట్ట నిర్మాణానికి కావలసిన నిధులు మంజూరు చేసి పనులు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లేందుకు అనుమతి కోరితే అరెస్టులు చేస్తారా.. అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్ధరాత్రి అరెస్టులు, లాఠీ చార్జీలు, అక్రమ కేసులు ఎటువంటి పద్ధతులు మానుకోకపోతే ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.

# రమణీయం రాములోరి కళ్యాణం ...









- భద్రాద్రి కి పోటెత్తిన భక్తజనం..
- మురిసి మెరిసిన మిధిలా ప్రాంగణం ..
- వేడుకకు సతీ సమేతంగా హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం, పలువురు మంత్రులు కూడా
- నేడు శ్రీరామ పట్టాభిషేకం

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 6 (అక్షరంన్యూస్)

ఆకాశమంత పందిరి... భూదేవంత మండపం...

సిరి కళ్యాణపు బొట్టును పెట్టి...మణి బాసికమును నుదుటున కట్టిన పెళ్లికూతురు సీతమ్మవారు...

సంపంగి నూనెను కురులను దువ్వి...సొంపుగా కస్తూరి నామము తీర్చిన ... పెళ్ళికొడుకు రాములోరు.. .ఎదురెదురు కూర్చుండగా ...అర్చక స్వాముల వేద పరిమళాలతో సాగిన శ్రీ సీతారాముల కళ్యాణం జగత్ కళ్యాణం... కళ్యాణ క్రతువు నయనానందకరం...ఆధ్యాంతం ముగ్ధ మనోహరం...

భక్తుల శ్రీరామ నామస్మరణలతో మిధిలా ప్రాంగణం మురిసి మెరిసింది.. వేద భూమి భద్రగిరి పరవశించింది...

అశేష భక్తజనంతో పుణ్య నేల పులకరించింది...

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సతీ సమేతంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవానికి హాజరై ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. దేశ నలుమూలల నుంచి వచ్చిన అశేష భక్తజనంతో భద్రాచలం పోటెత్తింది.

### రమణీయం రాములోరి కళ్యాణం..

వేద భూమి భద్రాచలం పుణ్యక్షేత్రంలో మిధుల ప్రాంగణంలో ఆదివారం జరిగిన శ్రీ సీతారాముల వారి తిరు కళ్యాణ మహోత్సవ వేడుక ఆధ్యాంతం భక్తులను కనువిందు చేసింది. తరతరాలుగా ప్రతి ఏటా శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలను సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్న విషయం విధితమే. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవంలో భాగంగా తొలుత ఉదయం రామాలయంలోని గర్భగుడిలో ధ్రువమూర్తులకు అర్చక స్వాములు కళ్యాణం జరిపారు. తదుపరి భాజా భజంత్రీల సవ్వడి, సన్నాయి మేళాల సందడి, భక్తుల జయ జయ ద్వానాల నడుమ శ్రీ సీతారామచంద్రస్వామి వారిని పల్లకిపై ఊరేగింపుగా మిధుల మండపం వద్దకు తీసుకువచ్చారు. సీతమ్మవారిని, రాములవారిని ఎదురెదురుగా కూర్చోబెట్టి అర్చక స్వాములు కళ్యాణ తంతును ప్రారంభించారు. తిరు కళ్యాణము కు సంకల్పం చేసి విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం గావించారు. దర్భ తాడును సీతమ్మ వారి నడుముకు బిగించారు. రాములోరి కుడి చేతికి, సీతమ్మ వారి ఎడమ చేతికి రక్ష సూత్రాలు తొడిగారు.







## ఆల్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా పా నకం, వడపప్పు, మజ్జిగ, మంచినీరు, పుచ్చకాయ ము క్కలు అందజేత



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 6/ అక్షరం న్యూస్ : శ్రీరామనవమి సందర్భముగా భద్రాచలం కు లక్షలాదిమంది భక్తులు శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణము చూసి తరి %శీ%చుటకు దేశం నలుమూలల నుండి భక్తులు భద్రాచలం వచ్చారు. వచ్చిన భక్తులకు భద్రాచలంలోని పాత ఎల్ఐసి ఆఫీసు ఎదురుగా ఉన్న ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయం ముందు శ్రీ సీతారామ చంద్రుని చిత్రపటానికి శ్రీ తుమ్మలపల్లి ధనేశ్వర రావు, చల్లగుల్ల నాగేశ్వరరావు. ఎం వి ఎస్ నారాయణ, భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు పూల దండలు వేసి కొబ్బరికాయలు కొట్టి పానకం వడపప్పు చల్లటి మజ్జగ ప్యాకెట్లు, చల్లటి మంచినీరు ప్యాకెట్లు, తియ్యటి పుచ్చకాయ ముక్కలు భక్తులకు ఇచ్చి ప్రారంభించారు. మధ్యాహ్నం సమయానికి ఆరు క్వింటాలు పుచ్చకాయలు, 3వేల మంచినీటి ప్యాకెట్లు , 2000 మజ్జిగ ప్యాకెట్లు, ఐదు కేజీల వడపప్పు, 50 కేజీల బెల్లంతో పానకం తయారుచేసి భక్తులకు పంచారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు కేఎస్ఎల్వీ ప్రసాద్, డి కృష్ణమూర్తి, మాదిరెడ్డి రామ్మోహన్రావు, విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, %వా%రాజబాబు, సుబ్బయ్య చౌదరి శ్రీరామ్ శెట్టి కృష్ణ, విష్ణు మలకల బద్రీనాథ్, శ్రీమతిదారనళిని, శ్రీమతి శిరీష, శ్రీమతి కళావతి, పాల్గొని భక్తులకు పంచారు.ఈ మొత్తం కార్యక్రమంలో దుర్గాప్రసాద్ డి వెంకటేశ్వర్లు కృష్ణయ్య, ఏఎస్ఐ సింహరావు, కాశయ్య, ఐలయ్య, టీ నాగేశ్వరరావు, వి రాంబాబు, కిషన్ రావు, నారాయణ రావు, కొండలరావు, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రామయ్య సేవలో దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్.

**యాత్రికులకు పులిహోర మజ్జిగ పానకం పంపిణీ చేసిన బివి రాజు.**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 6 /అక్షరం న్యూస్ : శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి దేశ నలుమూలల నుండి వచ్చిన భక్తులకు యాత్రికులకు దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులు పలు సేవలు అందించారు. ప్రధానంగా రామాలయం రోడ్డులో ప్రత్యేకస్టాలను ఏర్పాటు చేసి యాత్రికులకు భక్తులకు పులిహోర పానకం మజ్జిగ మంచినీటి ప్యాకెట్లను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జాతీయ అధ్యక్షులు బివి రాజు ఉపాధ్యక్షురాలు కళ్యాణి లు మాట్లాడుతూ దేశ నలుమూల నుండి వచ్చి యాత్రికులకు దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పులిహోర పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సంవత్సరం కూడా మండే ఎండలను దృష్టిలో పెట్టుకొని పులిహోరతో పాటు పానకం మజ్జిగ మంచినీళ్లను కూడా అందిస్తున్నామని. దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక రకాల సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ శ్రీరామనవమికి వచ్చే భక్తులకు ఈ విధంగా సహాయ చేయడం ఎంతో ప్రత్యేకమని బీవీ రాజు స్పష్టం చేశారు. దక్షిణ మధ్యగా పేరుగాంచిన భద్రాచలంలో యాత్రికులకు సేవ చేయాలని లక్ష్యంతో తానే స్వయంగా ఈ కార్యక్రమానికి హాజరయ్యానని ఇంత మంది భక్తులకు లేదనకుండా పులిహోర పానకం మజ్జిగ ప్యాకెట్లు ఏర్పాటుచేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మీని ఈ సందర్భంగా బీవీ రాజు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా కమిటీ సభ్యులు స్థానిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తులకు అందించారు

## మాదారంలో.. సీతారాముల కళ్యాణం



జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షర%శీ% న్యూస్) ఏప్రిల్ 06: మండలంలోని మాదారం గ్రామంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. సీతారాముల కళ్యాణ వ హోత్సవానికి గొట్టం రీనావతి-సుదర్శన్ రెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు, పుస్తెమట్టెలు, తలంబ్రాలు సమర్పించారు. కార్యక్రమ%శీ%లో మాజీ సర్పంచ్లు గుడి రాంరెడ్డి, అరూరి శ్రీనివాస్, కారోబార్ ఉమ్మగోని రాజేష్, అస్లాం, బాల్నే శ్రీనివాస్, రేసుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ఖిలాషాపూర్ లో

మండలంలోని ఖిలాషాపూర్ లోని శ్రీవెంకటేశ్వర ఆలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో పేర్వారం ఇందిర, పొన్నాల రామ్మోహన్, మంగు కమలాకర్, మాజీ సర్పంచ్ ముప్పిడి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కల్యాణం కమనీయం



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 06/అక్షరం న్యూస్ : సీతారాముల కల్యాణ మంత్రాలతో మణికొండ ప్రతిధ్వనించింది. శ్రీరామ జయరామ జయజయ రామ అన్న భక్తుల రామనామస్మరణలతో మార్మోగింది. వరుడుగా రాముడు, వధువుగా సీతమ్మను చూసి భక్తజనం పులకించింది. మొత్తానికి సీతారాముల కల్యాణ మహోత్సవం భక్తులకు కనువిందు చేసింది. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని మణికొండ క్వార్టర్స్ లో శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవం నిర్వాహకులు నిర్వహించారు.

## సంస్కృతి, సంప్రదాయాలను కొనసాగిద్దాం..

- ప్రజలను ఐక్యం చేస్తున్న శ్రీరామనవమి ఉత్సవాలు..
- మతవిద్వేషాలు రెచ్చగొట్టే శక్తులపట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి.
- నవమి ఉత్సవాల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన కొత్తగూడెం శాసనసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఏప్రిల్ 6 / అక్షరం న్యూస్ – : అన్ని పండుగలు కలిసికట్టుగా జరుపుకొని మతసామరస్యాన్ని చాటడంతోపాటు భారతీయ సంస్కృతిని, సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సూచించారు. శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా ఆదివారం చుంచుపల్లి మండల పరిధిలోని విద్యానగర్లో జరిగిన సీతారాముల కళ్యాణ వేడుకల్లో పాల్గొని భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసిన పానకం పంపిణి, మహా అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సోదరభావంతో మెలగాలని, ఈర్ష్యాద్వేశాలకు దూరంగా ఉండాలని కోరారు. నవమి ఉత్సవాలు ధనిక, పేద, కుల వర్ణ తారతమ్యంలేకుండా ప్రజలనందరని ఏకం చేశాయని ఈ సంప్రదాయాన్ని కొనసాగించి శాంతియుత సమాజాన్ని నిర్మించాలని ఆకాంక్షించారు. కులాలు మతాల పేరుతో, ప్రాంతాల పేరుతో బిజెపి, ఆర్ఆర్ఎస్, బజరంగ్ దళ్ లాంటి శక్తులు ప్రజల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ పబ్బం గడుపుకునేందుకు కుట్రలు చేస్తున్నాయని, ఈ శక్తులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, నాయకులు వాసిరెడ్డి మురళి, చందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే



ఓదెల/పెద్దపల్లి ఏప్రిల్ 06(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని గుంపుల గ్రామంలో శ్రీ రామభద్ర ఆలయంలో రంగ రంగ వైభవంగా జరిగిన సీతారాముల కల్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరయ్యారు ఈ సందర్భంగా స్వామివారి కల్యాణం తిలకించి స్వామివారి ఆశీస్సులు పొందారుఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు కి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఘనంగా సత్కరించిన ఆలయ కమిటీ సభ్యులు మరియు ఆలయ అర్చకులు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ప్రేమ్ సాగర్ రెడ్డి. సింగిల్ విండో చైర్మన్.ఆళ్ల సుమన్ రెడ్డి మండల యూత్ అధ్యక్షుడు సిరి శెట్టి రాహుల్ గౌడ్ పడాల రాజు రెడ్డి రజనీకాంత్ సదయ్య తోపాటు భక్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శారీ మూవీ రివ్యూ

రామ్ గోపాల్ వర్మ తన శిష్యుడు గిరి కృష్ణ కమల్ దర్శకత్వంలో రవి శంకర్ వర్మతో కలిసి 'శారీ' సినిమా నిర్మించారు. ఆరాధ్యదేవి ప్రధాన పాత్ర పోషించిన ఈ సినిమా ఎలా ఉందో తెలుసుకుందాం...

కొంతకాలంగా పొలిటికల్ కామెంట్స్ కు, పొలిటికల్ మూవీస్ కు పరిమితమైన రామ్ గోపాల్ వర్మ కాస్తంత టర్న్ తీసుకుని ఎరోటిక్ సైకలాజికల్ థ్రిల్లర్ గా 'శారీ' (%ఋతీవవ%) మూవీని తెరకెక్కించారు. ఈ సినిమాకు ఆయన మూలకథను అందించడంతో పాటు నిర్మాణ భాగస్వామిగా వ్యవహరించారు. వర్మ శిష్యుడు గిరి కృష్ణ కమల్ (%+ఱతీఱ ఖతీఱంష్ట్రఉ ఖఉఎఱశ్రీ%) దీనిని డైరెక్ట్ చేశాడు. ఓ మలయాళ భామ చీరకట్టులో ఉన్న రీల్స్ చూసి... టెంప్ట్ అయిన వర్మ ఆమెతో ఈ 'శారీ' మూవీ తీశాడు. చిత్రం ఏమంటే... తన చిత్రాల ద్వారా సందేశాలను ఇవ్వడానికి అస్సలు ఇష్టపడి ఆర్జీవీ ఈ సినిమాతో మాత్రం సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, దాని కారణంగా జరిగే కీడును గుర్తెరగాలని చెప్పే ప్రయత్నం చేశాడు.

# ప్రతి విద్యార్థిలో ఓ శాస్త్రవేత్త దాగి ఉన్నాడు






రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 06/అక్షరం న్యూస్ : ప్రతి విద్యార్థిలో దాగి ఉన్న శాస్త్రవేత్తను వెలికి తీయడానికి 'స్పేస్ ఎక్స్ పో' దోహదం చేస్తుందనిరాజేంద్రనగర్ శాసన సభ్యుడు టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం ప్రపంచంతో పోటి పడుతుందని, ఆ సంస్థ నేతృత్వంలోని జాతీయ రిమోట్ సెన్సింగ్ సెంటర్ సహకారంతో విద్యార్థులకు అంతరిక్ష పరిశోధనలు ఎలా ఉంటాయో కళ్లకు కట్టడం అభినందనీయమన్నారు. శనివారం కాటేదాన్ శాంతి నగర్ లోని రవిస్ బ్రిలియంట్ స్కూల్ ఆవరణలో జాతీయ రిమోట్ సెన్సింగ్ సెంటర్,కెఐ ల్యాబ్ సహకారంతో ఏర్పాటు చేసిన స్పెస్ ఎక్స్ పోను ఆయన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేంట్ పాఠశాలల యాజమాన్య సంఘం అధ్యక్షుడు ఎస్.ఎన్. రెడ్డి, రాజేంద్రనగర్ మండల అధ్యక్షుడు ప్రభాకరాచారి, పాఠశాల వ్యవస్థాపక డైరెక్టర్ ఎస్.ఆర్. కస్తూరి బాయ్, కరస్పాండెంట్ ఎస్.ఆర్. రజినీకాంత్ తదితరులతో కలసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఎస్ఎల్వీ-1,2,3,4, ఉపగ్రహాలను ఇస్రో విజయవంతంగా ప్రయోగించిదన్నారు. ఆ సంస్థ తయారు చేసిన పలు శాటిలైట్లు దేశానికి ఎంతో ఉపకరిస్తున్నాయన్నారు. చంద్రయాన్ వంటి ప్రయోగం ఇస్రో విజయంతం చేయడం మనందరికి తెలిసిందేనని గుర్తు చేశారు. చంద్రుడు ఎలా ఉంటాడు. అక్కడికి పంపే ఉపగ్రహాల తీరుతెన్నులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ప్రదర్శనలో ఉంచిన నమూనలు ఆలోచింప జేస్తున్నాయని చెప్పారు. అంతకు ముందు ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేంట్ పాఠశాలల యాజమాన్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.ఎన్. రెడ్డి, రాజేంద్రనగర్ మండల అధ్యక్షుడు ప్రభాకరాచారి మాట్లాడుతూ బడ్జెట్ పాఠశాలల్లో విద్యార్థులను అన్ని విధాల చైతన్య పరుస్తు విద్యాబోధనలు జరుగుతాయని గుర్తు చేశారు. ఒక సైన్స్ ప్రయోగం చేయాలంటే ఏవిధమైన పరిరకాలు సిద్ధం చేసుకోవాలో, వాటి ద్వారా కలిగే ప్రయోజనాలు ఏమిటో ఈ స్పెస్ ఎక్స్ పో విద్యార్థుల మెదళ్ళలో నాటుకు పోయోలా రవిస్ బ్రిలియంట్ స్కూల్ నిర్వాహకులు కృషి చేయడం అభినందనీయమన్నారు.






# శ్రీరామనవమి ఉత్సవాల్లో ఐక్యతను చాటుదాం..






- ఊరూ..వాడా ఒక్కతాటిపైకి రావడం అభినందనీయం.
- రెట్టింపు ఉత్సహంతో పండుగలు జరుపుకుందాం..
- కొత్తగూడెం బస్టాండు సెంటర్లో మహా అన్నదాన కార్యక్రమం, ఎస్ కే టి వారి ప్రసాద పంపిణీని ప్రారంభించిన సాబీర్ పాషా.
- జిల్లా ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలుపుతు సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఏప్రిల్ 6 / అక్షరం న్యూస్ – : శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం పట్టణంలోని బస్టాండు సెంటర్లో ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని, రైల్వే స్టేషన్ సెంటర్లో ఎస్ కె టి సంస్థ ఏర్పాటు చేసిన ప్రసాద, మజ్జిగ పంపిణి కార్యక్రమాన్ని సాబీర్ పాషా ప్రారంభించారు, అనంతరం పట్టణంలోని వివిధ సెంటర్లలో జరిగిన కళ్యాణోత్సవాల్లో పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శ్రీరామనవమి ఉత్సవాల్లో కులమతాలకు అతీతంగా పాల్గొని ఐక్యతను చాటుదామని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పండుగలవేళ ఊరూ..వాడా ఏకమై ఉత్సహంగా సంబురాలు జరుపుకోవడం, పేదలకు అన్నదాన కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. కొత్తగూడెం ప్రాంతంలో అనాదిగా వస్తున్న ఈ సంప్రదాయాన్ని నేటితరం కొనసాగిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని, ముఖ్యంగా యువకులు బాధ్యత వహించడం శుభపరిణామమన్నారు. పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారాలను కొనసాగిస్తూ భావితరాలకు ఈ సంప్రదాయాన్ని అందించడం హర్షణీయమన్నారు. భవిషత్తులోనూ పండుగలను రెట్టింపు ఉత్సహంతో జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు పల్లపోతు సాయి బాబు, నెరేళ్ల రమేష్, సత్యనారాయణ చారి, బండి నర్సింహ, దుర్గ, ఉత్సవ కమిటి సభ్యుల పాల్గొన్నారు.

# స్వామివారి ఆశీర్వాదం ప్రజలందరికీ ఉండాలి కార్తీక్ రెడ్డి



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 06/అక్షరం న్యూస్ : శ్రీ సీతారాముల కృపాకటాక్షం తో ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని రాజేంద్రనగర్ బీ ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీ లో సీతారామచంద్ర స్వామి కళ్యాణం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాల కొర్చిన సీతారాముల పవిత్ర బంధం అజరామరమైనది, తరతరాలకు ఆదర్శనీయమైనదని శ్రీ సీతారాముల ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. దేవాలయాల కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున కార్తిక్ రెడ్డికి స్వాగతం పలికి శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఎన్ రాము యాదవ్, మైసిరెడ్డి , రాజేష్ యాదవ్, రాజు, అరుణ్ ముదిరాజ్ ,సురేష్ ముదిరాజ్, మహేష్ ,ఈశ్వర్, వెంకటేష్, ఉప్పల్ శీను, జగన్ , శంకర్ , సురేష్ , గోపాల్, సోమ సందీప్ , రవి , కిషోర్ , రాజ్ కుమార్ , కార్తీక్ ముదిరాజ్ , భాస్కర్, సునీల్, రామకృష్ణ , నరేష్ , మల్లేష్ , శేఖర్, తదితరులు పాల్గొన్నారు.




# రామరాజ్యాన్ని కనెక్ట్ చేస్తూ..





శ్రీరామనవమి సందర్భంగా చిత్రాలయం స్టూడియోస్ అధినేత వేణు దోనేపూడి 'రామం' అనే పాన్ ఇండియా సినిమాకు శ్రీకారం చుట్టారు. 'ది రైజ్ ఆఫ్ అకిరా' అనేది ట్యాగ్ లైన్.

శ్రీరామనవమి సందర్భంగా చిత్రాలయం స్టూడియోస్ అధినేత వేణు దోనేపూడి 'రామం' అనే పాన్ ఇండియా సినిమాకు శ్రీకారం చుట్టారు. 'ది రైజ్ ఆఫ్ అకిరా' అనేది ట్యాగ్ లైన్. ఈ చిత్రంలో టాలీవుడ్ యంగ్ హీరో కథానాయకుడిగా నటిస్తున్నారు. ధర్మ సంస్థాపనకు యుద్ధం చేసిన రాముడి అడుగు జాడల్లో నడుస్తూ .. ఆయన చూపిన బాట ప్రపంచానికి ఆదర్శం అని చాటి చెప్పే వీరుడుకి సంబంధించి, ఇండియన్ సిల్వర్ స్క్రీన్‌పై ఇప్పటి వరకు రానటువంటి ఓ గొప్ప యోధుడికి సంబంధించిన కథాంశంతో రూపొందుతోన్న సినిమా ఇది. టాలీవుడ్ లో పలువురి దర్శకుల దగ్గర పని చేసిన లోకమాన్యని ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. భారీ బడ్జెట్, అంతర్జాతీయ విలువలతో పాన్ ఇండియా మూవీగా 'రామం' సినిమాను రూపొందిస్తున్నారు. శ్రీరామనవమి సందర్భంగా 'రామం' సినిమా టైటిల్, మోషన్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు.

చిత్ర నిర్మాత వేణు దోనేపూడి మాట్లాడుతూ "సమస్త మానవాళికి తారక మంత్రం శ్రీరామనామం. ధర్మ సంస్థాపనకు శ్రీరామచంద్రుడు చూపిన బాటే కాదు.. అధర్మం నిర్మూలించటానికి ఆయన కోదండం చేపట్టి చూపిన వీరత్వం గురించి ఎంత చెప్పిన తక్కువే అవుతుంది. అలాంటి గొప్ప సమగ్ర మూర్తిమత్వాన్ని ఆధారంగా చేసుకుని.. నేటి కాలంలో అలనాటి రామరాజ్యాన్ని కనెక్ట్ చేస్తూ ఇప్పటి వరకు రానటువంటి వైవిధ్యమైన కథతో 'రామం' సినిమా మీ ముందుకు రానుంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. త్వరలోనే షూటింగ్ ప్రారంభం అవుతుంది. దేశ వ్యాప్తంగా అగ్ర నటీనటులు,సాంకేతిక నిపుణులు ఈ సినిమాకు వర్క్ చేయనున్నారు. ఆ వివరాలను త్వరలోనే తెలియజేస్తాం" అన్నారు.




# తారక్ తో డాన్స్.. హృతిక్ అంత మాట అన్నాడేంటి..



త్వరలో చేయనున్న ఆ పాట నాకు.. ఎన్టీఆర్‌కు మధ్య ఉండనుంది. దాని విషయంలో కొంచెం ఒత్తిడిగా ఉంది. ఎందుకంటే తారక్ గొప్ప నటుడు. ఆ పాటని నేను బాగా చేస్తానని ఆశిస్తున్నా

బాలీవుడ్ నటుడు హృతిక్ రోషన్ టాలీవుడ్ స్టార్ తారక్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకు ఇష్టమైన కోస్టార్ ఎన్టీఆర్ అని అన్నారు. వీరిద్దరి కాంబోలో అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్న చిత్రం 'వార్ 2'. యశ్ రాజ్ ఫిల్మ్స్ సంస్థ నిర్మిస్తోంది. ప్రస్తుతం చిత్రీకరణ ముగింపు దశలో ఉంది. తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో హృతిక్ ఆసక్తికర విశేషాలు పంచుకున్నారు. "ఈ చిత్రంలో భాగమైనందుకు నాకెంతో గర్వంగా ఉంది. ఒక్క పాట మినహా చిత్రీకరణ పూర్తయింది. త్వరలో చేయనున్న ఆ పాట నాకు.. ఎన్టీఆర్‌కు మధ్య ఉండనుంది. దాని విషయంలో కొంచెం ఒత్తిడిగా ఉంది. ఎందుకంటే తారక్ గొప్ప నటుడు. ఆ పాటని నేను బాగా చేస్తానని ఆశిస్తున్నా. ఈ 'వార్ 2' పార్ట్:1 కంటే భారీగా మరింత అద్భుతంగా ఉండనుందని ప్రేక్షకులకు మాటిస్తున్నా. ఆగస్టు 14న ఈ చిత్రాన్ని చూసేందుకు నేనూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నా" అని హృతిక్ అన్నారు. స్పై యాక్షన్ థ్రిల్లర్‌లో హృతిక్ రా ఏజెంట్ మేజర్ కబీర్‌గా కనిపించనుండగా.. వీరేంద్ర రఘునాథ్ అనే మరో పవర్‌ఫుల్ పాత్రలో ఎన్టీఆర్ కనిపించనున్నట్లు బాలీవుడ్ చెబుతోంది.

# ఎస్.పి.చరణ్ రీ ఎంట్రీ సినిమా ఎలా ఉందంటే

ప్రముఖ సింగర్ ఎస్.పి.చరణ్ చాలా గ్యాప్ తర్వాత రీ-ఎంట్రీ ఇచ్చిన చిత్రం 'ఎల్.వై.ఎఫ్'. (లవ్ యువర్ ఫాదర్). శ్రీ హర్ష హీరోగా పరిచయం అయ్యాడు. తండ్రీకొడుకుల మధ్య అనుబంధం నేపథ్యంలో సాగే కథ ఇది. పవన్ కేతరాజు దర్శకత్వం వహించారు. మనీషా ఫిల్మ్స్ కిశోర్ రాఠీ. ఏ సామ్రాజ్యం, ఏ. చేతన్‌రెడ్డి, మహేశ్ రాఠీ నిర్మాతలు. శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం ఎలా ఉందో చూద్దాం.



**కథ:**

కిషోర్ (ఎస్.పి.చరణ్) ఓ సూపర్ మార్కెట్ నడుపుతూ తన కొడుకు సిద్ధు(శ్రీ హర్ష)ని ఎంతో ప్రేమగా పెంచుకుంటుంటాడు. ఇద్దరూ తండ్రీ కొడుకుల్లా కాకుండా మంచి స్నేహితుల్లా ఉంటారు. పతి మనిషి జీవితంలో పుట్టుక తర్వాత అంత్యంత కీలకమైనది చావు. ఆ చావుకి గౌరవం ఇవ్వాలి అనేది బాధ్యతగా భావించే వ్యక్తి కిషోర్. అనాధ శవాలకు అన్నీ తానై దహన సంస్కారాలు చేస్తుంటాడు. తన కాలేజీలో చదువుకునే స్వీటీ(కషిక కపూర్)ని ప్రేమిస్తాడు సిద్ధు. అయితే కొన్ని ఊహించని ఘటన కారణంగా కిషోర్, సిద్ధు ఓ కేసులో ఇరుక్కుంటారు. దీంతో వారు గోవాకు పారిపోతారు. ఇంతకీ వారు ఎలాంటి కేసులో ఇరుక్కున్నారు? వారిని టార్గెట్ చేసింది ఎవరు..? కిషోర్‌కి సంబంధించి సిద్ధుకి ఎలాంటి షాకింగ్ విషయాలు తెలిశాయి అన్నది కథ.


**విశ్లేషణ:**

%తండ్రీ కొడుకుల మధ్య అనుబంధం, స్నేహం ఇతివృత్తంగా సాగే కథ ఇది. సాఫీగా సాగుతున్న జీవితంలో ఒక్కసారిగా ఎలాంటి కుదుపు ఎదురైంది, దాని నుంచి ఆ తండ్రీ కొడుకులు బయట పడ్డారా లేదా అన్నది మరో ఆసక్తికర అంశం. తండ్రీ కొడుకుల నేపథ్యంలో కథ మొదలు పెట్టిన తీరు ఆసక్తికరంగా సాగింది. కథ మంచి ఫ్లోలో నడుస్తుంది అనగా ఒక్కసారిగా ట్రాక్ తప్పింది. మళ్లీ కథ కనెక్ట్ కావడానికి ఇంటర్వెల్‌కు చేరుకోవలసి వచ్చింది. సెకండాఫ్ ఇరికించిన కామెడీతో మళ్లీ గాడి తప్పింది. ఆ కామెడీ లేకుండా తండ్రీ కొడుకుల మధ్య భావోద్వేగాలతోనే కాస్త పెంచి కథను నడిపించి ఉంటే ప్రేక్షకులు కథ నుంచి డైవర్ట్ కావడానికి అవకాశం ఉంటేది కాదు. తండ్రీకొడుకుల మధ్య ఎమోషన్‌ను మనసుకు హత్తుకునేలా తెరకెక్కించాడు. అయితే కథలో విలన్ క్యారెక్టర్‌ను ఇరికించిన విధానం ఏమాత్రం సూట్ కాలేదు. కీలక సన్నివేశాల్లో సహజత్వం లోపించింది. ప్రవీణ్, భద్రం, షకలక శంకర్ కాంబినేషన్ కామెడీ సీన్స్ ఒక సెక్షన్ ఆఫ్ ఆడియన్స్‌ను మాత్రమే ఆకట్టుకునే అవకాశం ఉంది. హీరోయిన్, కామెడీ, స్క్రీన్ ప్లే సినిమాకు మైనస్‌గా నిలిచాయి.

తండ్రిగా ఎస్పీ చరణ్ నటన బావుంది. రెగ్యులర్ ఆర్టిస్ట్ చేసినట్టు కాకుండా కొత్తగా ట్రై చేశారు. హీరోగా ఫస్ట్ సినిమాకు శ్రీహర్ష డీసెంట్ పెర్ఫార్మన్స్ ఇచ్చారు. డ్యాన్స్ బాగా చేశారు. కషికా కపూర్ గ్లామర్ ఆడియన్స్ నోటీస్ చేస్తార. ఛత్రపతి శేఖర్ నటన ఓకే. అతడు పోషించిన అఘోరా పాత్ర, వాయిస్ మాడ్యులేషన్‌తో, స్క్రీన్ ప్రెజన్స్‌తో ఆకట్టుకున్నారు. నవాబ్ షా విలన్ అలరించే ప్రయత్నించాడు. కానీ అతని పాత్రకు రాసిన డైలాగ్స్ మైనస్‌గా మారాయి. మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం 'లవ్ యువర్ ఫాదర్'కు బలం. శివుని నేపథ్యంలో ఆయన చేసిన పాట, శివ భక్తుల సన్నివేశాలకు ఇచ్చిన నేపథ్య సంగీతం గూస్ బంప్స్ ఇస్తాయి. శ్యామ్ కె.నాయుడు సినిమాటోగ్రఫీ డీసెంట్‌గా ఉంది. యమలీల వంటి హిట్ చిత్రం తీసిన కిశోర్ రాఠీ ఇతర నిర్మాతలు మేకింగ్ విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కాలేదు. ఎడిటర్ దేవరంపాటి రామకృష్ణ ఫస్టాఫ్‌కు కాస్త కత్తెర వేయాల్సింది. కొన్ని కథలు వినడానికి, పేపర్ మీద ఆసక్తికరంగా ఉంటాయి. అదే ఇంట్రెస్ట్ తెరపై కనిపించినప్పుడు రక్తి కడుతుంది. ప్రేక్షకుడి ఆదరణకు నోచుకుంటుంది. ఈ సినిమా కథ, భావోద్వేగాలు, ట్విస్ట్‌లు అంతా బాగానే ఉన్నా ఎగ్జిక్యూషన్ దగ్గర దెబ్బతింది. దర్శకుడు పవన్ కేతరాజు తీసుకున్న కోర్ పాయింట్, భావోద్వేగాలు బాగున్నాయి. కానీ ఇంకాస్త పకడ్బందీగా కథను ప్రజెంట్ చేసుంటే రిజల్ట్ మెరుగుగా ఉండేది. ప్రస్తుత ఆడియన్స్‌కు ఎంటర్‌టైన్‌మెంట్ అనేది చాలా ముఖ్యం. కామెడీ కరెక్ట్‌గా పడితే మిగతా లోపాలను ప్రేక్షకులు పెద్దగా పట్టించుకోరు. ఇక్కడ అదే మిస్ అయింది. అయితే భావోద్వేగాలను ఇష్టపడే వారికి సినిమా నచ్చే అవకాశం ఉంది.

# గుజరాత్ హ్యాట్రిక్.. హైదరాబాద్‌కు నాలుగో పరాజయం

**సన్‌రైజర్స్ హైదరాబాద్ తీరు మారలేదు. ఇప్పటికే మూడు పరాజయాలతో సతమతమైన సన్‌రైజర్స్ స్వంత మైదానంలో నాలుగో ఓటమిని మూటగట్టుకుంది. అటు బ్యాటింగ్‌లోనూ, ఇటు బౌలింగ్‌లోనూ విఫలమై మరో పరాజయాన్ని తన ఖాతాలో వేసుకుంది.**





సన్‌రైజర్స్ హైదరాబాద్ తీరు మారలేదు. ఇప్పటికే మూడు పరాజయాలతో సతమతమైన సన్‌రైజర్స్ స్వంత మైదానంలో నాలుగో ఓటమిని మూటగట్టుకుంది. అటు బ్యాటింగ్‌లోనూ, ఇటు బౌలింగ్‌లోనూ విఫలమై మరో పరాజయాన్ని తన ఖాతాలో వేసుకుంది . మరోవైపు చక్కగా రాణించిన గుజరాత్ టైటాన్స్ వరుసగా మూడో విజయాన్ని నమోదు చేసుకుంది. 16.4 ఓవర్లలోనే హైదరాబాద్ నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకుంది.

టాస్ గెలిచిన గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మొదట బౌలింగ్ ఎంచుకున్నాడు. కెప్టెన్ నమ్మకాన్ని నిలబెడుతూ గుజరాత్ బౌలర్లు చెలరేగిపోయారు. ఎన్నో ఆశలు పెట్టుకున్న ట్రావిస్ హెడ్ (8) ఫస్ట్ ఓవర్‌లోనే పెవిలియన్‌కు చేరి నిరాశపరిచాడు. అభిషేక్ శర్మ (18), ఇషాన్ కిషన్ (17) మంచి ఆరంభాలను సద్వినియోగం చేసుకోలేకపోయారు. ఓపెనర్లిద్దరినీ సిరాజ్ అవుట్ చేసి గట్టి దెబ్బ తీశాడు. ఆ తర్వాత నితీష్ కుమార్ (31), క్లాసెన్ (27) నాలుగో వికెట్‌కు 50 పరుగులు జోడించారు. వారు అవుట్ అయిన తర్వాత మిగిలిన బ్యాటర్లెవరూ రాణించలేకపోయారు. దీంతో హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 152 పరుగులు చేసింది. సిరాజ్‌కు నాలుగు వికెట్లు దక్కాయి. ప్రసిద్ధ్ కృష్ణ, సాయి కిషఓర్ రెండేసి వికెట్లు తీశారు.

153 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన గుజరాత్‌కు ఆరంభంలోనే ఎదురు దెబ్బ తగిలింది. సాయి సుదర్శన్‌ను షమీ, బట్లర్‌ను ప్యాట్ కమిన్స్ అవుట్ చేసి సన్‌రైజర్స్‌ను గేమ్‌లోకి తీసుకొచ్చారు. అయితే నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన వాషింగ్టన్ సుందర్ (29 బంతుల్లో 49) మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. మరో ఎండ్‌లో గిల్ (61) అర్ధశతకం సాధించి గుజరాత్‌ను విజయ తీరాలకు చేర్చాడు. చివర్లో రూథర్‌ఫర్డ్ (30) వేగంగా ఆడాడు. హైదరాబాద్ నిర్దేశించిన లక్ష్యాన్ని గుజరాత్ 16.4 ఓవర్లలోనే ఛేదించింది. సన్ రైజర్స్ బౌలర్లలో షమీ రెండు వికెట్లు, ప్యాట్ కమిన్స్ ఒక వికెట్ దక్కించుకున్నారు.

# వైరల్ అవుతున్న కోహ్లీ రింగ్.. దీని హిస్టరీ తెలుసా..

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఐపీఎల్‌లో బాగానే రాణిస్తున్నాడు. ఆర్సీబీ విజయాల్లో తన వంతు పాత్ర పోషిస్తున్నాడు. అయితే ఈసారి బ్యాటింగ్ ద్వారా కాకుండా ఓ రింగ్ ద్వారా అతడు వార్తల్లో నిలిచాడు. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఏం చేసినా నెట్టింట వైరల్ అయిపోతుంది. అతడి బ్యాటింగ్ దగ్గర నుంచి బిహేవియర్ వరకు ప్రతి దాని గురించి అభిమానులు, సోషల్ మీడియాలో నెటిజన్స్ డిస్కస్ చేస్తుంటారు. తన పెర్ఫార్మెన్స్ ద్వారా ఎప్పుడూ వార్తల్లో నిలిచే కింగ్.. ఈసారి ఓ రింగ్ ద్వారా వైరల్ అవుతున్నాడు. అతడి చేతికి ఉన్న ఉంగరం గురించి జోరుగా చర్చలు నడుస్తున్నాయి. అది మామూలు రింగ్ కాదు. దానికి పెద్ద కథే ఉంది. కింగ్ ఎప్పటికీ షేర్ చేసుకునే మెమరీస్ దానికి ఉన్నాయి. మరి.. ఏంటా రింగ్.. దాని వెనుక స్టోరీ ఏంటనేది ఇప్పుడు చూద్దాం.

**మామూలుది కాదు**

ఐపీఎల్‌లో ఆడుతూ బిజీగా ఉన్న కోహ్లీ.. ఆర్సీబీ క్యాంప్‌లో సాధ్యమైనంతగా పాజిటివిటీని నింపేందుకు ప్రయత్నిస్తున్నాడు. తొలి కప్పు వేటలో ఉన్న విరాట్.. జూనియర్లతో పాటు సీనియర్లు, ఫారెన్ క్రికెటర్స్‌నూ కలుపుకొని పోతున్నాడు. కొత్త కెప్టెన్ రజత్ పాటిదార్‌పై ఎక్కువ ఒత్తిడి పడకుండా చూసుకుంటున్నాడు. డ్రెస్సింగ్ రూమ్‌లో పాజిటివ్ ఎన్విరాన్‌మెంట్ నెలకొల్పుతున్నాడు. పాటలు పాడుతూ, డ్యాన్సులు చేస్తూ రచ్చ రచ్చ చేస్తున్నాడు. ఈ క్రమంలోనే అతడి చేతికి ఉన్న పర్పుల్ కలర్ రింగ్ అందరి కంటా పడింది. ఇది మామూలు ఉంగరం కాదు.. టీ20 వరల్డ్ కప్-2024 గెలిచినప్పుడు అందుకున్న ఉంగరం.

**అదే ఎనర్జీతో..**

పొట్టి ప్రపంచ కప్‌లో పెర్ఫార్మెన్స్‌కు కానుకగా దక్కినది కావడంతో ఉంగరాన్ని చేతికి వేసుకొని కనిపించాడు కింగ్. స్ఫూర్తిని మరింత పెంచేందుకు, ఇతర యంగ్‌స్టర్స్‌కూ ఆ ఎనర్జీని ఫార్వర్డ్ చేసేందుకు అతడు ఉంగరాన్ని ధరించి ఉండొచ్చని నెటిజన్స్ అంటున్నారు. టీ20 ప్రపంచ కప్‌లో కోహ్లీ 151 రన్స్ చేశాడు. ఆఖరి మ్యాచ్‌లో 76 పరుగుల మ్యాచ్ విన్నింగ్ నాక్ ఆడాడు. అదే ఫైటింగ్ స్పిరిట్‌ను ఇక్కడా కంటిన్యూ చేసేందుకు రింగ్‌ను చేతికి ధరించాడనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609